స్థాపితము 1924, అక్టోబర్ నెం 92

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 248 * హైదరాబాదు 22—9—1963 ఆదివారం * 6 పేజీలు 10 నయాపైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరానికి | రు. | 27-00 |
| అర్ధ సంవత్సరానికి | ,, | 14-00 |
| 3 నెలలకు | ,, | 7-00 |
| విడికాపీ | 7 | నయాపైసలు |
| ఆదివారం సంచిక | 10 | ,, |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

L01908

## 42.97 మిలియన్ గ్రాముల బంగారం నిల్వలు

న్యూఢిల్లీ, సెప్టెం 21

బంగారు కంట్రోలు ఉత్తర్వుల అనుసరించి బంగారు వ్యాపారస్తులు, బంగారాన్ని శుద్ధిచేసేవారు, సంస్థలు, వ్యక్తులు తమవద్ద 42.97 మిలియన్ గ్రాముల బంగారం (అంతర్జాతీయ ధర ప్రకారం దీని వెల రు. 23 కోట్లు) ఉన్నట్లు ప్రకటించారని ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో తెలిపారు.

రిజర్వు బ్యాంకు అంచనాల ప్రకారం మనదేశంలోగల ద్రవ్యరూపములో లేని బంగారం 9236 మిలియన్ గ్రాములు. దీని వెల అంతర్జాతీయ ధర ప్రకారం రు. 1750 కోట్లు.

# బంగారుకంట్రోలు, నిర్బంధడిపాజిట్ల స్కీం సవరింపు

నిషేధ ఒడంబడిక ప్రాతికూల్యానికి పర్యవసానం:

## నైతికముగా, రాజకీయముగా చైనా నాయకులకు ఘోర పరాజయం

మాస్కో, సెప్టెం 21

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికను విమర్శించడమువల్ల చైనా నాయకులు రాజకీయముగా, నైతికముగా తీవ్ర పరాజయానికి గురి అయినారని సోవియట్ ప్రభుత్వం నేడు వెల్లడించింది.

సెప్టెంబరు ఒకటవ తేదీనాడు పెకింగ్ లో చైనా ప్రభుత్వం చేసిన ప్రకటనకు సోవియట్ ప్రభుత్వం సమాధానమిస్తూ పైవిధముగా పేర్కొన్నది.

సెప్టెంబరు ఒకటవ తేదీనాడు పెకింగ్ చేసిన ప్రకటన మరియు ఇటీవలచైనా నాయకులు భారీఎత్తున లేవదీసిన ప్రచారోద్యమంవల్ల కమ్యూనిస్టులమధ్య స్నేహపూర్వక చర్చల హద్దుమీరినదని సోవియట్ ప్రకటన పేర్కొంటున్నది.

"సోవియట్ యూనియన్‌ను, సోవియట్ కమ్యూనిస్టుపార్టీనీ, సర్వవిధాలా అవహేళన చేయడానికీ, కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు లేవదీయడానికీ, సామ్రాజ్యవాద వ్యతిరేకశక్తుల ఐక్యతను విచ్ఛిత్తిచేయడానికి చైనా ప్రజలు ప్రయత్నాలు యీ చేస్తున్నారు" అని [illegible] పేర్కొన్నది.

పాక్షిక ఒడంబడికపై సంతకాలు చేసిన వారికే "ఏకపక్ష ప్రయోజనాలు చేకూరవనీ" అది సార్వత్రిక ప్రయోజనాల చేకూర్చగలదన్న భావనను ఈ ప్రకటనలో దుష్ప్రచారం ఉద్దేశిస్తున్నది.

అంతేకాకుండా సోవియట్ యూనియన్ భూగర్భ పరీక్షలు జరపాలనుకొంటే ఈ ఒడంబడిక నిరోధించదనీ పేర్కొన్నది.

ఈ ఒడంబడికపై సంతకాలుచేసిన దేశాలలో కొన్ని విజేతలేకదా పరాజితులుగా భావించబడలేదనీ, అయితే దురాక్రమణ శక్తులకు, యుద్ధప్రేమికులకు పరాజయం కలగలేదనీ, శాంతి అభ్యున్నతి, వాంఛిస్తున్నవారు విజయం పొందారనీ పేర్కొన్నది.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపట్ల చైనా ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ప్రజలు సమర్థించడం లేదని ఈ ప్రకటన ఆరోపిస్తున్నది.

ఈ ఒడంబడికపై రష్యా, అమెరికా, బ్రిటన్‌లు సంతకాలు చేశాయంటే, అది అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితులను సడలించడానికీ, కొత్త చర్యలు గైకొనే దృష్ట్యానూ, వివిధ సోషలిస్టు దేశాలమధ్య పరస్పర తిశ్వాసాలను పెంపొందించుకోవడానికే ఉద్దేశించబడినవని ఈ ప్రకటన స్పష్టం చేస్తున్నది.

ఈ ఒడంబడిక ప్రపంచ ప్రజలను, సోషలిస్టు దేశాలను మోసంచేసిందన్న చైనా ఆరోపణను రష్యా ఖండించింది.

## పోటీ నివారణకు అధిష్ఠానవర్గం విఫల ప్రయత్నం

న్యూఢిల్లీ, సెప్టెం 21

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచరు పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చేసిన ప్రయత్నాలు గతరాత్రి విఫలమైనాయి.

"చివరదశలో పోటీలేకుండా చేయడం సాధ్యంకాదు" అని పదవి విరమణ చేస్తున్న శ్రీ సి. బి. గుప్తా, నాయకత్వానికి పోటీచేయనున్న శ్రీమతి సుచేతా కృపలానీ, కమలాపతి త్రిపాఠీలు కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు చెప్పారు.

సంప్రదింపులకోసం ప్రస్తుత ముఖ్యమంత్రినీ, ప్రత్యర్థులైన అభ్యర్థులను పార్లమెంటుబోర్డు సమావేశ పరిచింది. ప్రధానమంత్రి నివాసగృహంలో రెండు గంటలసేపు జరిగిన ఈ సమావేశం అర్ధరాత్రికి ముగిసినది. శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ లాల్ బహద్దూరు శాస్త్రి, జగజీవన్ రామ్, మొరార్జీదేశాయి, ఎస్. కె. పాటిల్ కె. కామరాజ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రీ జి.వి. సింగ్‌కు సువర్ణపతకం

కోయంబత్తూరు, సెప్టెం 21

భారత నౌకాదళ 12 వ తుపాకి కాల్పుల ఛాంపియన్‌షిప్ పోటీలు నిన్న ఇక్కడ సమాప్తమయ్యాయి. ఐ.ఎన్ ఎస్. "వెంమర్తి"కి చెందిన ఫీల్డ్ పెటీ ఆఫీసరు జి.వి. సింగ్‌కు సువర్ణ పతకము లభించింది.

తుపాకి కాల్పుల విషయములో అద్భుత ప్రావీణ్యాన్ని ప్రదర్శించి ఫీల్డ్ పెటీ ఆఫీసరు శ్రీ జి.వి. సింగ్, మొత్తము పాయింట్లను పొందారు. కి దక్షిణ వ్యక్తిగత రైఫిలు కాల్పుల పోటీలో సువర్ణపతకం విజేత లీడింగ్ సీమన్ శ్రీ ఎ. కె. మిశ్రా (ఐ.ఎన్.ఎస్. "సత్యార్థ్") పొందిన వాటికన్న యిని 7 పాయింట్లు అధికం.

పిస్తోలు కాల్పుల ఛాంపియన్‌షిప్ పోటీలలో మొత్తం 2281 పాయింట్లను పొంది శ్రీ జి.వి. సింగ్ ఆ ఛాంపియన్‌షిప్‌ను గూడా పొందగలిగారు. ఈ పోటీలలో మొత్తం 2221 పాయింట్లను పొంది పెటీ ఆఫీసరు జె. డబ్ల్యు. థామస్ (ఐ.ఎన్.ఎస్. "వెందుర్తి") ద్వితీయులుగా వచ్చారు

అంతర్ కమాండ్ జట్టు రైఫిల్ కాల్పుల పోటీలో 667 పాయింట్లను పొంది ఈస్టుకోస్టు కమాండ్ జట్టు (విశాఖ పట్టణం) కమొడోర్-ఇన్-చార్జి కోచిన్‌కప్‌ను పొందింది. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆఖరున జరిగిన పోటీ యిదేను. 659 పాయింట్లను పొందిన కొచ్చిన్ కమాండ్‌కు ద్వితీయస్థానం లభించింది.

## ఇజ్రాయిల్‌తో రహస్య ఒప్పందం కుదుర్చుకుందన్న వార్త ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

సైనిక పరికరాలు, స్టోర్స్ సరఫరా చేయడానికి ఇజ్రాయిల్‌తో ఇండియా రహస్య ఒప్పందం కుదుర్చుకున్నదని కరాచి పత్రిక డాన్‌లో ప్రచురితమైన ఒక వార్త తుంటరి చేష్ట అనీ, ఆధారరహితమైనదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి వర్ణించారు.

"ఇజ్రాయిల్ నుండిఇండియాఆయుధాలను, మందు గుండును కొనుగోలు చేయలేదు. అలాంటి రహస్య ఒప్పందాలను కుదుర్చుకోదు" అని ఆప్రతినిధి చెప్పారు.

## కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి కొత్త ఉప నాయకుని ఎన్నిక

న్యూఢిల్లీ, సెప్టెం 21

రైల్వే మంత్రిగా నియమింపబడిన శ్రీ హెచ్. సి. దాసప్ప స్థానములో కొత్త డిప్యూటీ నాయకుని నవంబర్ లో జరుగనున్న పార్లమెంటుసమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఎన్నుకొంటుంది. ఉపనాయక పదవికి శ్రీ దాసప్ప ఇచ్చిన రాజీనామాను పార్టీ ఆమోదించినది.

క్యాబినెట్ మంత్రిగా నియమింపబడిన శ్రీ దాసప్పను నెహ్రూతోసహా పార్టీ అభినందించినది.

## లోకసభ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 21

లోకసభ సమావేశం నేడు ముగిసింది.

## పాతనగలతో 14 కారెట్లకన్నా ఎక్కువ వన్నెనగల చేయించుకోవచ్చు

### ఆదాయం పన్ను వర్తించని ఉద్యోగులకు నిర్బంధ డిపాజిట్ల స్కీం నుండి విముక్తి

న్యూఢిల్లీ, సెప్టెం 21

బంగారు కంట్రోలు నిబంధనలతోపాటు, నిర్బంధ డిపాజిట్ పథకంలో కొన్ని మినహాయింపులుచేస్తూ నేడు లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఒక ప్రకటన చేశారు.

నిర్బంధ డిపాజిట్ల పథకం భూమిశిస్తు చెల్లించేవారికి, పట్టణాలలో స్థిరాస్తులు కలవారికి, ఆమ్మకం పన్ను చెల్లించేవారికి ఆదాయం పన్ను వర్తించని ఉద్యోగులకు వర్తించదు.

ఒకరివద్ద నౌకరీచేయక, నగలుతయారుచేసుకుంటూ తమంతతాముగా పొట్టపోసుకుంటున్న స్వర్ణకారులకు నామమాత్రపు రుసుము వసూలుచేసి లైసెన్సులు మంజూరు చేయాలని యిప్పుడు ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పటి నగలను కరిగించి అంతే వన్నెగల నగలను (అంటే 14 క్యారట్ల వన్నెకంటే హెచ్చు వన్నెగల) తయారు చేసేందుకు కొన్ని షరతులకు లోబడి వారికి అనుమతి యిస్తారు. అంటే వారు తమ వృత్తిని కొనసాగించుకోవచ్చునన్న మాట. ఇక లైసెన్సుగల వ్యాపారులు పురమాయించే నగలను తమ యింటివద్ద కూర్చునే తయారు చేసే స్వర్ణకారులు 14 క్యారెట్లవన్నెకు మించిన ముద్ద బంగారాన్ని ఒక పరిమితికలో బడి తమ వద్ద నిలవ వుంచుకోవచ్చును. స్వర్ణకారులకు పునరుపాధికల్పనకు జరిగే దీర్ఘకాలిక కృషికితోడు పైన పేర్కొన్న నగల తయారీవృత్తిలో స్వర్ణకారులకూ పనివారికీ జీవనోపాధికి ఎట్టి లోటూ వుండబోదని ప్రభుత్వం ఆశిస్తోంది.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి బంగారు కంట్రోలు ఉత్తర్వుగూర్చి నేడు లోకసభలో చేసిన ప్రకటనలో పై విధంగా తెలిపారు.

ఈ మినహాయింపులు బంగారము నిల్వయాన్నీ, హెచ్చువన్నెగల బంగారం ఆభరణాల తయారీని నిరుత్సాహ పరచాలన్న ప్రభుత్వము యొక్క దీర్ఘకాలికవిధానంలో ఎట్టి మార్పునకు తావివ్వవని శ్రీ కృష్ణమాచారి ఉద్ఘాటించారు. బంగారముతో కొత్త ఆభరణాలు చేయించుకోదల్చుకొన్నవారు 14 క్యారట్ల బంగారములోనే చేయించుకోవాలనీ 14 క్యారట్లకు మించిన బంగారాన్ని అమ్మడం గాని, 14 క్యారట్లు మించిన బంగారు ఆభరణాలను వ్యాపారులు ప్రదర్శించడము గాని జరగదని కూడా ఆయన స్పష్టీకరించారు. ప్రస్తుతము వున్న ఆభరణాలను 14 క్యారట్ల బంగారం ఆభరణాలుగా మార్చుకోవల్సిన అవసరం పరిమితగా వుందనీ, ఆ విధంగా చేయించుకోదల్చినవారు స్వంతముగా స్వర్ణకారులను పెట్టుకొని మార్పించుకొంటే వారికి ఉపాధికల్పించినవారు కాగలరని కూడా ఆర్థిక మంత్రి అన్నారు.

ఆ చర్యలను అమలు జరపడానికి పాలక వ్యవస్థా స్వరూపంలో ప్రభుత్వము కొన్ని మార్పులు చేయదల్చిందనీ, ప్రభుత్వానికి సలహాయివ్వడానికీ, ఈ విధానం అమలువిషయంలో పెత్తందారీ తనం వహించడానికి ఒక సలహా సంస్థను నెలకొల్పడానికి ప్రస్తుత నిబంధనలు అవకాశమిస్తున్నాయనీ, ఇవే ఈ నిబంధనల అమలు బాధ్యత ప్రధానముగా కేంద్ర ఎక్సైజు శాఖకు అప్పగించాలనీ, విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించినమీదట విధానం నిర్ణయించే బాధ్యతను అమలు బాధ్యతను వేరు చేయడం సముచితం కాదని భావించి, కేంద్ర రిజర్వ్యూ శాఖలో బంగారము కంట్రోలు అడ్మినిస్ట్రేటరును నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినదనీ ఆయన బంగారం కంట్రోలు విధానం నిర్వహణల వ్యవహారాలను చూస్తారనీ ఆయన చెప్పారు.

(చివరి పేజీ చూడుడు.)

ఈ నెల 20వ తేదీన ఫతేమైదాన్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్‌ను "డ్రా" చేస్తూ అదృష్టవంతుల టికెట్లను వెలికి తీశారు.

## గ్రామ ఉన్నత విద్యా సంస్థలతో విస్తృత సౌకర్యాలు

### కేంద్ర గ్రామ విశ్వవిద్యాలయం స్థాపనకు అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెం 21

గ్రామ ఉన్నత విద్యా సంస్థలు గ్రామ ప్రజలకు మరింత ప్రయోజనకరమైన విద్యను సమకూర్చడానికి వ్యవసాయ విద్య, వ్యవసాయ విధానాలను విస్తృతంగా బోధించాలని కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఇక్కడ గ్రామ ఉన్నత విద్యా సంస్థలదైరెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

నిన్న ఈ సమావేశం ప్రారంభమైంది.

నగరాలలోవున్న సౌకర్యాలలో కొన్నింటిని గ్రామాలలో కల్పించేతప్పనిసరి అవసరం వున్నదనీ, వారు నగరాలకు ఎగబడడం నివారించడానికి అవసరమనీ, గ్రామ ఉన్నత విద్యా సంస్థలు గ్రామ ప్రజలకు విద్యా తదితర సౌకర్యాలు కల్పించగలవనీ ఆయన అన్నారు.

సమాజ వికాస కార్యక్రమ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గత ఏడేళ్ళలో ఈ సంస్థలు సమకూర్చాయనీ, గ్రామాలలో ఉన్నత విద్యా వ్యాప్తికి గూడా ఈ సంస్థలు విశేషంగా తోడ్పడ్డాయనీ, ప్రజల ఆశయాలను తీర్చడానికి ఈ సంస్థల స్థాయిని పెంచి అభివృద్ధి చేయడానికిగల అవకాశాలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామ ఉన్నత విద్యా సంస్థలన్నింటికీ ఒక కేంద్ర గ్రామ విశ్వవిద్యాలయాన్ని పార్లమెంటు చట్టం ద్వారా నెలకొల్పడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ ఉన్నత విద్యా జాతీయ మండలి ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని గ్రామ ఉన్నత విద్యా సంస్థల దైరెక్టర్లు ఏకగ్రీవంగా కోరారు. ఈ లోగా బోధన, పరిశోధన, విస్తరణ, పరీక్షల నిర్వహణలతోసహా 5 శాఖలు గల గ్రామ ఉన్నత విద్యా జాతీయ సంస్థను నెలకొల్పాలని కూడా వారు [illegible] కేంద్ర ఉపమంత్రి డా॥ శ్రీమతి టి. ఎన్. రామచంద్రన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

## ఉత్తరప్రదేశ్‌కు శ్రీమతి సుచేత నాయకత్వం

### యు.పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీచే ఏకగ్రీవ ఎన్నిక

లక్నో, సెప్టెం 21

యు.పి. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకురాలుగా శ్రీమతి సుచేతా కృపలానీ నేడు ఎన్నికయినది.

వీరి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సి.బి. గుప్త శ్రీమతి కృపలానీ పేరు ప్రతిపాదించగా ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు అజిత్ ప్రసాద్ జైన్ వీరి అభ్యర్థిత్వాన్ని బలపరచారు. తొలుత రహస్య బ్యాలెట్ ద్వారా లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటీ చేయదలచిన కమలాపతి త్రిపాఠి శ్రీమతి సుచేతా కృపలానీకిగల బలం తెల్సుకొనబడినదని ఆతర్వాతనే శ్రీమతి సుచేతా పేరు ప్రతిపాదించబడినదని తెలుస్తున్నది.

ఈ ఎన్నికకు కామరాజ్ జరిపించారు. యు.పి. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి సభ్యబలం 331. శ్రీమతి కృపలానీ ప్రస్తుతం యు.పి. లో కార్మిక మరియు సమాజవికాస శాఖ మంత్రి. ఈమె భారత దేశములో తొలి ముఖ్యమంత్రి కాగలదు. కాంగ్రెసు లెజిస్లేటర్లంతా ఈమె ఎన్నికకుహర్షామోదం తెలిపారు.

## చనిపోయిన కొన్ని నిముషాలలో తిరిగి బ్రతికించడానికి ప్రయోగాలు

మాస్కో, సెప్టెం 21

సోవియట్ సర్జన్లు ఇచ్చట విదేశీ జర్నలిస్టుల ముందు ఒక కుక్కను చంపి తిరిగి బ్రతికించి చూపారు. ఈ పద్ధతినీ దాదాపు 25 వందల మందికి ప్రాణదానంచేసినటులు వారుచెప్పారు.

వీరు కుక్క వంట్లోగల 1 3లిట్లర్ నెత్తురు తీశారు. దాని దేహంలో 0.7 లీటర్ల నెత్తురే ఉండటంవల్ల చనిపోయింది. హృదయ చలనం ఆపివేసి ప్రేగుల రక్తపు ఒత్తిడి లేకుండా అయింది. ఈ విధంగా కుక్కను నిర్జీవిగా చేసిన నాలుగు నిమిషాలకు డాక్టర్లు దాని వంట్లో తిరిగి నెత్తురు నిక్కించారు, కుక్క గుండెను కొట్టుకునేలా చేయడానికి 4500 వోల్టుల ఎలక్ట్రికల్ చార్జి చేశారు.

మరి చనిపోయిన కొన్ని నిముషాలలో తిరిగి బ్రతికించడానికి కృత్రిమ శ్వాసను కల్పించడం గుండెకు మసాజ్ చేయడం లాంటి ప్రయోగాల సోవియట్ డాక్టర్లు చేస్తున్నారు.

## చైనా దురాక్రమణ తత్వం

మాస్కో, సెప్టెం 21

చైనా సోవియటు సరిహద్దు 1962 లో చైనా 5 వేల మార్లు ఉల్లంఘించినదని సోవియటు ప్రాంతంలోని కొన్ని భూభాగాల కాజేయడానికి ప్రయత్నించినదని నేడు సోవియటు యూనియన్ ప్రకటించింది.

## కామరాజ్ పథకం నష్టం కల్గిస్తున్నది

### మాజీ మంత్రి ఎస్. కె. పాటిల్ అభిప్రాయం

కలకత్తా, సెప్టెం 21

కామరాజ్ పథకం ప్రభుత్వ పరిపాలన సవ్యంగా నడివడానికి తోడ్పడే బదులు నష్టాన్ని కల్గిస్తున్నదని మాజీ కేంద్ర ఆహార మంత్రి ఎస్. కె. పాటిల్ ఇక్కడ అభిప్రాయ పడినారు.

గడచిన ఒక నెల రోజుల నుండి పరిపాలన చెడిపోవడమే కాక నిలచిపోయిందని ఎవరికి కాము ఎప్పుడు అధికారం నుండి వెళ్ళిపోవాలో తెలియకనంత అస్థిమితంగా ఉన్నదన్నారు పాటిల్.

కామరాజ్ తమ పథకం ఇట్టి పరిణామాలకు దారి తీస్తుందని ఊహించలేదని తాము ఒకరిని విమర్శించదలచుకున్నా దేశంలో అరాజకం ఏర్పడాలని కోరలేవడం లేదన్నారు వీరు.

పి. యు. సి. ఇంటర్, ఆంధ్రమెట్రిక్, హెచ్. యస్. సి.

హెచ్. యస్. సి; ఆంధ్రమెట్రిక్ : 1964 మార్చి పరీక్షలకు చదివే విద్యార్థులకు అక్టోబర్ మొదటితేదీనుండి మరొకతరగతి ప్రారంభంకానున్నది.

ఫీజు నెలకు 10 రూపాయిలు "నో ఫాస్-నో-ఫీజ్" (ఇన్సూరెన్సు) పద్ధతిలో రు. 10 అదనం. "పరీక్ష పాసయితేనే ఫీజు చెల్లింపు" పద్ధతిలో 40 రూపాయిలు డిపాజిట్.

ఇంటర్ మీడియట్ (యం. పి.) : ఉత్సాహవంతులైన విద్యార్థిలోకపు అదృష్టవశాత్తు పరీక్ష ఫీజు చెల్లించే గడువు పొడిగించబడినందున, విద్యార్థులను ప్రోత్సహించి, సామాన్యునికి కూడా సదవకాశాన్ని కల్పించాలన్న సదుద్దేశ్యంతో అక్టోబర్ మొదటి తేదీ నుండి ఆర్ట్సు, కామర్స్, మరొకతరగతిని ప్రారంభించనున్నామని సంతోషంగా ప్రకటిస్తున్నాం. నెలసరి ఫీజు రూ. 11/- ఒకేసారి చెల్లించిన రూ. 45/- అప్లికేషన్ రూ. 25/- పోస్టల్ ట్యూషన్ రూ. 80/-.

పి. యు. సి. (ఉస్మానియా) మార్చి పరీక్షకు కూర్చొనే విద్యార్థులకు అప్పుడే రెండు తరగతులుగా ప్రారంభమైనవి. నెలసరి ఫీజు రూ. 15/- ప్రయివేటుగా చదివేవారు యి. యస్. యల్. సి. (ఎనిమిదవ తరగతిలో చేరవచ్చు) నెల ఫీజు రూ. 10/- ఒకేసారి చెల్లించిన రూ. 40/-

హెచ్. యస్. సి. మరియు పి. యు. సి. చదవకుండానే బి. ఏ. చదవదలచినవారు మధ్య ప్రదేశ్ హెచ్. యస్. యస్. సి. చదవవచ్చును.

ఇది మన పి. యు. సి. కి సమానము. ఈ పరీక్ష పాసయితే నరాసరి బి. ఏ. లో చేరవచ్చును. తరగతులు అప్పుడే మొదలైనవి. ఫీజు నెలకు రూ. 12/- ఒకేసారి చెల్లించిన రు. 50/-.

సకల సౌకర్యాలతో మా కళాశాలకొక విశాలప్రాంగణం ఉన్నప్పటికీ, నానాటికి మా అంచనాలను మించి విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నందున ఎక్కువ మందికి ఎడ్మిషన్ ఇచ్చే అవకాశం లేకపోవడం మాకు విచారకరంగానే ఉన్నది. అయినా మీరు త్వరపడితే నిరుత్సాహపడవలసిన అవసరం ఉండదు.

--సదా మీ అభివృద్ధిని కాంక్షించే

శ్రీనివాస కాలేజి ఆఫ్ కామర్స్, సుల్తాన్ బజార్, హైదరాబాదు.

ఇదివరకు పండుగకు క్రొత్త సరుకులు
నీలకంఠం వర్తములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైదరాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

## పాకిలో హైదాబాద్ మాజీ మేయర్ స్థిరనివాసం

హైదరాబాద్, సెప్టెం 21

మాజీ శాసనసభ్యుడు, మరియు హైదరాబాద్ మాజీమేయరు శ్రీ శహబుద్దీన్ అహమ్మద్ ఖాన్ పాకిస్తాన్‌లో స్థిరపడ్డట్టు తెలుస్తున్నది.

అరువెలలక్రితం శ్రీ శహబుద్దీన్ సకుటుంబ సమేతంగా పాసుపోర్టుతో సహా పాకిస్తాన్‌కు బయలుదేరివెళ్లాడు, ఈయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడుకూడా.

## అమ్మకం ప్రకటన

1968 ఆగస్టు 27, 30 తేదీలలో నిర్వహించబడిన ముఖ్య వేలంలో అమ్మకం జరుగకుండా మిగిలి వున్నట్టి స్టాండింగ్ కోప్స్ మరియు ఇతర కలపన్ను 1968, అక్టోబర్ 7, 8 తేదీల్లో తిరిగి అమ్మకం జరుపబడును.

నూమూలు ప్రకారం చాందాలోని వెస్టుచాందా డివిజన్ యొక్క డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ కార్యాలయంలో అన్ని డివిజనులు మరియు రాజూరా సబ్ డివిజన్ యొక్క మొత్తం అమ్మకం జరుపబడును.

ఉద్దేశ్యంగల కొనుగోలుదార్లు అమ్మకపు జాబితానామా ఇతర వివరముల పొందుటకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్లతో సంప్రదించగలరు.

చాందా
తేది. 7-9-1968

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
సెంట్రల్ చాందా డివిజన్.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
సౌత్ చాందా డివిజన్.

సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
రాజూరా-సబ్-డివిజన్

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
ఈస్టు చాందా డివిజన్.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
సెంట్రల్ చాందా డివిజన్.


మల్టి కాంప్లెక్స్
ఇంజక్షను

సరములు బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,
రామ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ- 2.

2 వ వారం
పరుదత్ రజతోత్సవ చిత్రం:
చౌధ్వీ కా చాంద్
(పూర్తి నిడివి రంగుల చిత్రం)
: వహీదా రెహమాన్, గురుదత్, రెహమాన్, మినోముంతాజ్, జానీవాకర్.
ప్యాలెస్
హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

మనోహర్‌లో
నేడు
ఉ॥ 10-30 గం.
ప్రత్యేక ఆట:
తెమినీస్:
అపూర్వ సహోదరులు
: తెలుగు:
తా: భానుమతి,
ఎమ్. జి. రామ్‌చంద్రన్.

26 వ వారం:
బసంత్
రాజరాజేశ్వరి వరంగల్
ప్రతిరోజు 2-00, 6-00, 9-45
శ్రీ శివజ్యోతి ఫిల్మ్స్ వారి:
లవకుశ
(గేవాకలర్)



శోభకృత్ సం॥ ఆశ్వయుజ శు॥ పంచమి
ఉ 9-50 విశాఖ పూర్తి
ఉ వ 9-51 మొ: 11-39 వరకు
(శాలివాహన శకము: 31-6-1865)
22-9-1968 ఆది వారము

శోభకృత్ సం॥ ఆశ్వయుజ శు॥ పంచమి
ప 12-23 విశాఖ ఉ 6-35
ప వ 11-6 మొ: 12-54 వరకు
(శాలివాహన శకము: 1-7-1865)
23-9-1968 సోమ వారము


"పనితల పురుషుల
యెడఁ బుట్టిన యది
వెల్లివిరిసేఁత డిమ్మరితన
మెట్టినికృష్టం డైనను
నిప్పనికిఁ జొరఁడుదగునె
యిది నృపాల సుతున
కున్."

—భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 సెప్టెంబరు 1968
ఆది వారము


## కాంగ్రెసులో ముఠా తగవులు

—(o)—

ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలో పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యుల సమావేశములో మాట్లాడుచు సంస్థలో తిరిగి తలయెత్తుతున్న ముఠా తగవులపట్ల గాఢమయిన విచారాన్ని వ్యక్తము చేసినారు. గడచిన కొద్దిసంవత్సరాలలో పదవులమీది ప్రలోభము చేత, అధికారము మీద నున్న ఆపేక్షచేత కాంగ్రెసు సంస్థలో తీవ్రమైన ముఠాతగవులు,వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు పెచ్చు పెరిగిన వన్నది యెంత మాత్రమును రహస్యమైన విషయముకాదు; త్యాగానికి, సేవాపరాయణతకు మారుపదముగా పేరొందిన కాంగ్రెసు సంస్థ కొన్నిసంవత్సరాలనుండి స్వార్థానికి, అధికారదాహానికి ఆలవాలముగా తయారయినదని చెప్పుటకు బాధపడవలసివచ్చుచున్నది. తత్ఫలితముగా కాంగ్రెసు సంస్థలో బీటలు వారినట్లు చీలికలు వచ్చినవి; కాంగ్రెసు సంస్థ చాలవరకు బలహీనమై పోయినది. ఈ అధికార వ్యామోహము, యీ ముఠా తగవులు, వ్యక్తిగత విద్వేషాలు యీ విధముగానే కొనసాగినచో మహత్తరమైన కాంగ్రెసు సంస్థ ఛిన్నాభిన్నమై పోగలదన్న భయాందోళనలు సైతము ప్రబలినవని చెప్పవచ్చును. ఇట్టి భయాందోళనలకు కారణము లేకపోలేదు; కాంగ్రెసు సంస్థ ముఠా తగవుల చేత విచ్ఛిన్నమై పోయినచో దేశానికిగడ్డురోజులు యెదురుకాక తప్పదు.

ఇట్టి ప్రమాదము నుండి కాంగ్రెసు సంస్థను, దేశమును సంరక్షించడానికి కాంగ్రెసు నాయకత్వము మదరాసుముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ పథకమును ఆమోదించినది. కామరాజ్ పథకమునకు అనుగుణముగా కేంద్ర మంత్రివర్గములోని కొందరుప్రముఖకాంగ్రెసు నాయకులు, రాష్ట్రాలలోని కొందరు ముఖ్య మంత్రులు కాంగ్రెసు సంస్థ కార్యక్రమాలను చేపట్టడానికి తమ పదవులకు రాజీనామాలను యిచ్చినారు. మొత్తానికి కామరాజ్ పథకము, యీ పథకమునకు అనుగుణముగా మంత్రులరాజీనామాలు, దాని తరువాత ప్రధానమంత్రి కొందరు అగ్ర నాయకుల రాజీనామాలను అంగీకరించడము కాంగ్రెసు సంస్థకు నూతనమైన శక్తిని, ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగించినవని చెప్పవచ్చును. ఇందువలన ప్రజలకు గూడ కాంగ్రెసు సంస్థ మీద సరికొత్త విశ్వాసము అంకురించినది. కాని ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ ఢిల్లీలో కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశములో వివరించినట్లు తిరిగి ముఠాతగవులు, వ్యక్తిగత విద్వేషాలు, పదవుల కొరకు పాకులాటలు సంస్థలో తలయెత్తుటవలన కామరాజ్ పథకానికి దాని ఆశయాలకు విఘాతము కలుగు ప్రమాదముయేర్పడినది.

తిరిగి కాంగ్రెసు శాసనసభా పక్షపు నాయకుల యెన్నికలు జరుగుచున్న కొన్నిరాష్ట్రాలలో కొందరు కాంగ్రెసు వాదులు అనుసరించుచున్న వైఖరి, వారి దృక్పథము తృప్తికరముగా లేదని, చాల శోచనీయముగా నున్నదని శ్రీ జవహర్‌లాల్ పార్లమెంట్ కాంగ్రెసు సభ్యుల సమావేశములో స్పష్టము చేసినారు. కామరాజ్ పథకమునకు అనుగుణముగా పదవుల పరిత్యాగము జరిగినపుడు, తిరిగి ఆపదవులకు క్రొత్తగా యెన్నికకాదలచుకొన్న వారు గూడ కామరాజ్ పథకము ఆశయాలను అర్థము చేసుకొనవలసియుండును; కాని అట్టి అవగాహన కాంగ్రెసువాదులలో కనబడుట లేదు. పదవులను వదలిపెట్టవలసి వచ్చినవారు, అధికార వ్యామోహమును పూర్తిగా వదులుకొనకుండా, తిరిగి తమకు వచ్చిన వారికే యెవరికో పట్టాభిషేకము చేయుటకు పట్టుబట్టుట, అందుకొరకు ముఠా రాజకీయాలను సృష్టించుట యెంత మాత్రమును సమంజసము కాదు. ముఠా తగవులతో పాటు అధికారమును సంపాదించుటకు అక్రమ మార్గాలను గూడ కొందరుఅవలంబించుచున్నారు. ఇందువలన యెందుకు పనికిరాని వారు, కాంగ్రెసు సంస్థ ఆశయాలలో, విధానాలలో నమ్మకము లేని వారు, అవకాశవాదులు అధికారానికి రాగల ప్రమాదము యేర్పడుచున్నది. కేవలము పదవుల మీదనే దృష్టి యున్నంత కాలము అందుకొరకే కాంగ్రెసు సంస్థను నమ్ముకొన్నవారు ఉన్నంత కాలము కాంగ్రెసుసంస్థ బాగుపడజాలదు. శ్రీ నెహ్రూ పార్లమెంటు కాంగ్రెసుసభ్యుల సమావేశములో ఉద్బోధించినట్లు కాంగ్రెసువాదులు ప్రజలవద్దకు వెళ్ళి కాంగ్రెసు సంస్థ ఆశయాలను గురించి, విధానాలు,కార్యక్రమాలను గురించి పటిష్ఠమైన ప్రచారమును జరుపవలసియున్నది. ఇటువంటి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టినచో కాంగ్రెసు వాదుల దృష్టి కొంతవరకైనా పదవుల నుండి, అధికారమునుండి మరొక మంచిమార్గానికి మరల గలదు.

## విశ్వవిఖ్యాత వ్యంగ్య చిత్రకారుడు 'లో' మృతి

లండన్, సెప్టెం 21

విశ్వవిఖ్యాత వ్యంగ్య చిత్రకారుడు సర్ డేవిడ్ లో నిన్నరాత్రి లండన్ ఆసుపత్రిలో హృద్రోగంవల్ల మరణించారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు.

"మన ఆధునిక వ్యంగ్య చిత్రకారులలో మహోన్నతవ్యక్తి" అని సర్ విన్‌స్టన్ చర్చిల్ ఒకమారు అన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో "లో"కలానికి, అంతర్జాతీయ ఖ్యాతి చేకూరినది.

# రాష్ట్ర మద్యనిషేధ సంఘం కార్యవర్గ సమావేశం తీర్మానాలు

హైదరాబాదు, సెప్టెం 21

"ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ సంఘం" కార్యవర్గ సమావేశము సెప్టెంబరు 14వతేదీ సంఘంఅధ్యక్షులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన "సంఘము కార్యాలయము హైదరాబాదులో సమావేశమై క్రిందితీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించినది.

అల్లూరి సత్యనారాయణరాజుగారి అకాలమరణానికి ఈ సమావేశము ప్రగాఢ సంతాపము తెలియ జేయుచున్నది.

అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల రెండవ సమ్మేళనం హైదరాబాదులో జరుపుటకు అఖిలభారత మద్యనిషేధ పరిషత్ నిర్ణయించినందులకు అభినందిస్తూ సమ్మేళన ఆహ్వాన సమితికి సంపూర్ణ సహకారము అందజేయుటకు ఏకగ్రీవంగా నిర్ణయించబడినది.

శ్రీ మురార్జీ దేశాయి పదవీ పరిత్యాగము చేసినందుకు అభినందిస్తూ వారి సేవలు దేశానికి ఎంతయో అవసరమని ముఖ్యముగా భారత దేశమంతటా మద్యనిషేధ కార్యక్రమానికి పునఃపునాదులు, వేయవలసినదిగా కోరుతూ గాంధీజీ సూచించిన నిర్మాణ కార్యక్రమానికి మరియు వినోబాజీ ప్రారంభించిన, భూదానోద్యమానికి పుట్టినిల్లగు ఆంధ్రప్రదేశ్‌మునందు మద్యనిషేధాన్ని, రద్దు ప్రయత్నముతో కొన్ని శక్తులు పని చేయుచున్నవి, వాటిని ప్రతిఘటించుటకు సహకరించవలెనని శ్రీ మురార్జీని ఈ మండలి అభ్యర్థించుచున్నది.

మద్య నిషేధ కార్యక్రమము

రాష్ట్ర ప్రభుత్వము మద్యనిషేధము అమలు పరచు కార్యక్రమాన్ని పటిష్ఠం చేయవలెనని ప్రయత్నములో నున్నది. యీ ప్రయత్నమును బలపరుస్తూ, స్థానిక సంస్థలు, పంచాయతీ సమితులు, సన్నిహిత సంబంధములతో కృషిచేయనిదే ఈ ప్రయత్నము సఫలవంతము కాజాలదని, ఈ సంస్థలు సమితులకు, తమ తమ క్షేత్రములలో నీరాదుకాణముల పర్యవేక్షణ దొంగ సారాయి ఉత్పత్తిని అరికట్టు అవకాశములు ప్రభుత్వము కలుగజేయుట అవసరమని ఈ సమావేశము భావించుచున్నది.

పైలెట్ ప్రాజెక్టు స్కీము

మద్యనిషేధ పైలెట్ ప్రాజెక్టు స్కీము చేపట్టి నడుపుటకు పంచాయితీ సమితి తీర్మానించుచో ఆ ప్రాంతములో ప్రాజెక్టు స్కీమును ఆయా పంచాయతీ సమితులకు యిచ్చుట ఉచితమని, సభవారు ఏకాభిప్రాయము తెలియ జేయుచున్నారు.

"నీరా" కార్యక్రమము

ఆంధ్రజిల్లాలలో ఇప్పుడున్న "నీరా" దుకాణము లన్నియు కల్లునే అమ్ముచున్నను వాటిని అదుపులో పెట్టే పరిస్థితులు కానరావటంలేదు. ఇది విషాదకరము; దారుణమగు విషయము. ఈ అరాజకాన్ని శాంతియుతమగు పికెటింగ్ ద్వారా నిరోధించుటలో దోషమేమియు లేదు.

ఈ విషాద పరిస్థితిపై ప్రజాభిప్రాయమును సంఘటిత పరచవలెనని ప్రజాహిత సంస్థలు, మరియు కార్యకర్తలను ఈమండలి కోరుచున్నది.

కార్యదర్శి రాజీనామా

శ్రీ బి. సి. పాచ్. రంగారెడ్డి కార్యదర్శి పదవికి ఇచ్చిన రాజీనామాను చదివి వినిపించబడినది. ఇంతవరకు వారు చేసినసేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి రాజీనామాను ఆమోదించుచూ తీర్మానించనైనది.

సూతన కార్యవర్గం

ఈ సంఘము వర్కింగ్ అధ్యక్షులుగా శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. మాణిక్యరావు కార్యదర్శిగా, శ్రీ యం. సూర్యారావును ఉండవలయునని శ్రీ అధ్యక్షులుచేసిన సూచనలను ఈ సభవారు ఏకగ్రీవాముదము తెలుపుచు తీర్మానించనైనది.

సంఘ నియమావళిలో మార్పులు

సంఘ నియమావళిలో కొన్ని మార్పులు జరుపవలసిన అవసరము ఏర్పడినది. నియమావళిలో మార్పులు చేర్పులు చేయుటకుగాను యీ క్రింది వారితో ఉపసంఘము యేర్పాటు చేయబడినది. ఈ సంఘములో శ్రీ ఉమ్మెత్తల కేశవరావు శ్రీ సి.వి శ్రీ జి. మాణిక్యరావుగార్లుసభ్యులు.

అక్టోబరునెలలో సర్వసభ్య సమావేశము జరుపుటకు, తీర్మానించనైనది.

శ్రీ బి. సి. పాచ్. రంగారెడ్డిగారి నుండి చార్జి తీసుకొనవలసినదిగా, శ్రీ జి. మాణిక్యరావును కోరుచూ తీర్మానించనైనది.

శ్రీ సాధుసుబ్రహ్మణ్యం శ్రీప్రభాకర్‌జీ, శ్రీసి వి. చారి, శ్రీ జి మాణిక్యరావు, శ్రీ యం. సూర్యారావు, జి వి. సుబ్బారావు శ్రీ బి.సి. పాచ్. రంగారెడ్డి పాల్గొన్నారు.

## గర్బీ సహకార మార్కెటింగు సొసైటీ సమావేశం

హైదరాబాద్, సెప్టెం 21

గర్బీ సహకార మార్కెటింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 23 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1 గంటకు కాచిగూడా పబ్లిక్ భవనమునందు జరుగుతుంది. సభ్యులందరూ ఈ సమావేశములో పాల్గొనవలసిందిగా కోరబడుతున్నారు.

## జనరల్ అసెంబ్లీలో క్యూబా వాకౌట్

ఐక్యరాజ్యసమితి, సెప్టెం 21

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో మాట్లాడటానికి ప్రెసిడెంట్ కెన్నెడీ రాగా క్యూబా నిరసన సూచకంగా వాకౌట్ చేసింది.

## నెహ్రూ, శాస్త్రితో తఖ్‌మల్ జైన్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెం 21

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని పొందగోరుతున్న అభ్యర్థులలో ఒకరైన ప్రతిభ్ మల్ జైన్ నిన్న ప్రధాని నెహ్రూను, లాల్ బహాదూర్ శాస్త్రిని కలుసుకున్నారు-

లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటీలేని పరిస్థితి కల్పించే విషయమై వారు చర్చించినట్లు తెలుస్తున్నది

## ఆకాశవాణి శ్రోతలకు కొత్త ప్రసారం

ఈ వారంలో యునైటెడ్ నేషన్స్‌లో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెం 21

ఈ నెల 17న సమావేశమైన యునైటెడ్ నేషన్స్ సర్వప్రతినిధి సభలో జరిగిన చర్చల సారాంశాన్ని ఆకాశవాణి శ్రోతలకు తెలియపరుస్తూ ఉండటానికి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం "ఈ వారంలో యునైటెడ్ నేషన్స్‌లో చర్చలు" అన్న వార్తా కార్యక్రమం ఒకటి ప్రతి శనివారం రాత్రి 9-45 గంటలకు ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమం డిశంబరు మూడవ వారము వరకు ప్రసారం చేయబడుతుంది.

ఈ నెల 21న ఈ కార్యక్రమ ప్రసారము ప్రారంభమవుతుంది. దీన్ని ఢిల్లీ "బి" నుంచి వినవచ్చును.

# సమాజాభివృద్ధి కార్యక్రమ జాతీయ శిక్షణ సంస్థ

దేశంలో సమాజాభివృద్ధి కృషి ప్రారంభమైనది లగాయతు, ఈ కార్యక్రమాల అమలు బాధ్యతను నిర్వహించే స్త్రీ, పురుషుల శిక్షణ పట్ల హెచ్చు శ్రద్ధవహించబడుతోంది. వివిధ తరగతుల సిబ్బందికి శిక్షణ, పునశ్చరణ తరగతులు నిర్వహించేందుకు కేంద్రసమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ దేశవ్యాప్తముగా అనేక రకముల సంస్థలను నెలకొల్పింది. ముస్సోరీలో ఉన్నత స్థాయి శిక్షణ గరిపే సమాజాభివృద్ధి కార్యక్రమ జాతీయ శిక్షణ సంస్థ నెలకొల్పబడింది. సమాజ వికాస కృషిలో పాల్గొనే ఉన్నత స్థాయి అధికార, అనధికార కార్యకర్తలకు శిక్షణ నివ్వడమేగాక, సమాజాభివృద్ధి కృషిలో ఎదుర్కొవలసివచ్చే సమస్యలపై యీ సంస్థ పరిశోధనలు సాగిస్తుంది.

ఈ సంస్థ మొదట్లో కేంద్ర సమాజాభివృద్ధి పరిశోధనా సంస్థ అనే పేరుతో 1953లో ముస్సోరీలో ఏర్పాటు చేయబడింది. 1962 లో యీ సంస్థ పేరును "సమాజాభివృద్ధి జాతీయ శిక్షణ సంస్థ" అని మార్చారు. ఈ సంస్థ తాలూకు బోధనా విభాగం ప్రస్తుతం డెహ్రాడూన్‌కు సమీపంలో రాజనగర్ వద్ద పనిచేస్తోంది. ఈ సంస్థ ప్రధాన విధులివి: సమాజాభివృద్ధి కృషి నిర్వహిస్తున్న కీలక సిబ్బందికి పునశ్చరణ తరగతులు ఏర్పాటుచేయడం, సమాజాభివృద్ధి కృషిలో పరిశోధనలు సాగించడం, శిక్షణ కేంద్రాలకు తగు సూచనలిస్తూవుండడం, శిక్షణ పద్ధతులను గురించి బోధకులకు తర్ఫీదు యివ్వడం, జిల్లా పంచాయతీ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం, ఈ సంస్థ గోష్ఠులను కూడా ఏర్పాటు చేస్తుంది.

## పునశ్చరణ తరగతులు

సమాజాభివృద్ధి ఉద్యమ ఆర్థిక, సాంఘిక లక్ష్యాలను తెలియ జెప్పటమే యీ పునశ్చరణ తరగతుల ఉద్దేశం. సమాజాభివృద్ధి కృషి ప్రాతిపదిక సమస్యలను పరిశీలించడమే గాక, యీ సంస్థ, యితర శిక్షణ కేంద్రాలూ సాగించిన క్షేత్ర పరిశోధనల ఫలితాలను కూడా శిక్షణార్థులకు తెలియచేస్తారు. నిరుడు డిసెంబరు నెలాఖరువరకూ యీ సంస్థ 27 పునశ్చరణ తరగతులను నిర్వహించింది. ఆ తరగతులకు మొత్తం 711 మంది అధికారులూ, 244 మంది అనధికారులూ, 16 మంది పార్లమెంటు సభ్యులూ, 149 మంది శాసన సభ్యులతోసహా, 85 మంది విదేశీ శిక్షణార్థులూ హాజరయ్యారు.

ఈ సంస్థ దర్శకత్వం క్రింద, యీ సంస్థ కేటాయించిన నిధులతో దేశంలో కొన్ని నిర్ణీత విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు సాగుతున్నాయి. కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్న అధ్యయన కేంద్రాలూ, సాంఘిక విద్యా నిర్వాహక కేంద్రాలూ చిన్న తరహా క్షేత్ర సమస్యలపై కృషి చేస్తున్నాయి. విధానాలు నిర్ణయించడంలో యీ క్షేత్ర పరిశోధనా ఫలితాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి. శిక్షణ కార్యక్రమాలకు అవి చాలా ఉపయోగపడుతున్నాయి. ఇంతవరకూ వివిధ విశ్వవిద్యాలయాలలో తొమ్మిది పరిశోధనా పథకాలపై కృషి సాగుతోంది.

## బోధనా విభాగం

అధ్యయన కేంద్రాలూ, సాంఘిక విద్యా నిర్వహక కేంద్రాల బోధకులకూ, ప్రధానాధ్యాపకులకూ యీ సంస్థ తాలూకు విభాగంలో శిక్షణ గరుపుతున్నారు. ఈ ఉద్యమం ఆశయాలూ, లక్ష్యాలను గురించి వారికి తెలియ జెప్పడమే యీ శిక్షణ ప్రధానోద్దేశం. క్షేత్ర సహాయకులను ప్రత్యేక శిక్షణ తరగతులను గూడా యీ సంస్థ నిర్వహిస్తోంది. ఎంపిక చేసిన శిక్షణార్థులకు శ్రవ్య, దృశ్య సాధనాల వినియోగంలో తర్ఫీదు యిస్తున్నారు.

## సమాచార కేంద్రం

రెండు సంవత్సరాల క్రితం ఈ సంస్థలో సమాచార కేంద్రం ఏర్పాటు చేయబడింది. సమాజాభివృద్ధి కృషిని గురించి సమాచారం సేకరించి, తగు ప్రచారం ఇవ్వడం యీ కేంద్రం ఉద్దేశం. పునశ్చరణ తరగతులకు హాజరయ్యేవారి ప్రయోజనార్థం యీ కేంద్రం సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్య వ్యవస్థ-వీటికి సంబంధించిన అనేక పుస్తకాలూ, సాహిత్యంతో ఒక గ్రంథాలయాన్ని నిర్వహిస్తోంది. ఈ సంస్థ అర్థసాంవత్సరిక పత్రిక త్రైమాసిక సంచిక వెలువడింది.

శిక్షణ తరగతుల ప్రయోజనాన్ని పెంపొందించేందుకు యీ సంస్థ ప్రయోగాలు సాగిస్తోంది. శిక్షణ కేంద్రాలకు విద్యా విషయికమైన సలహాలిచ్చే కార్యక్రమాన్ని పునర్వ్యవస్థీకరించారు, అనేక ముఖ్యమైన పథకాలను ఆమోదించారు; అమలు జరుపుతున్నారు. ఈ సంస్థ పరిశోధనా కార్యక్రమాలనుకూడా పునర్వ్యవస్థీకరించారు. ఈ సంస్థకూ, క్రింద స్థాయిలోని శిక్షణ కేంద్రాలకూ మధ్య పటిష్టమైన సంబంధాలు ఏర్పాటుచేశారు

# 51 వేలు స్వాహా చేసిన పదవీప్రతి తీరని పంచాయత్ కమిటీ అధ్యక్షుడు

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, సెప్టెం 21

జోగిపేట పంచాయతి సమితిలోనున్న గడిపెద్దాపురం పంచాయతిఅధ్యక్షుడు శ్రీ గంగపాండు సుమారు 12516రూపాయలుపంచాయ తిడబ్బును తన స్వంతపనులకు ఉపయోగించుకున్నాడు. యిట్టి ప్రవర్తనను పలుసార్లు అధికారులకు తెలుపడము జరిగినది. అధికారులు రాగానే పారిపోవటము పంచాయతీ కాపాలాదారులేదని కారణముచూపించి తప్పుకోవటము జరుగుచున్నది. యిట్టి విషయములో అధికారులు తగుచర్య తీసుకోవటము లేదు.పంచాయతీకి సంబంధించిన లెక్కలు పూర్తిగా తనిఖీ అయ్యేవరకు పంచాయతీ అధ్యక్షులకు డబ్బు యివ్వవద్దని పంచాయతి కార్యవర్గ సభ్యులు అధికారులకు తెలిపినారు. గ్రామాలను రామరాజ్యాలుగా మార్చుటకు కంకణము కట్టుకున్న సర్పంచులు ఈ విధముగా ప్రవర్తించటము పాలకవర్గము ఆలోచించవలసిన ఆవశ్యకతయున్నదనీ, సత్వరమే తగుచర్య తీసుకోవటం అవసరమని ప్రజలు కోరుతున్నారు.

## మలేసియా స్వాతంత్ర్య రక్షణకు బ్రిటన్ సహాయం

లండన్, సెప్టెం 21

వివిధ జాతుల, స్వతంత్ర దేశాల సౌభ్రాతృత్వం ద్వారా శాంతి, స్వాతంత్ర్యములకూ, స్వేచ్ఛాస్వాతంత్ర్యములకు అనుగుణముగా బ్రిటన్, మలేసియా కృషిచేస్తవి. బ్రిటన్ తరపున మలేసియాకు సిల్వర్‌గిల్టు టేబుల్‌ను బహూకరించుతూ కౌలాలంపూర్‌లో బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాలూ, వలసలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాన్స్ సెప్టెంబరు 18న ఈ సంగతి చెప్పినారు మలేసియా సమాఖ్య ప్రారంభోత్సవానికి చిహ్నంగా బ్రిటన్ బహుమతిని మలేసియా ప్రధాన మంత్రి టుంకు అబ్దుల్ రహమాన్‌కు ఇచ్చినారు.

శ్రీ శాన్స్ చదివిన సందేశములో ఇట్లాఉన్నది. మలేసియా ఏర్పాటును దృష్టిలోచి పర్యవేక్షణ చేసిన మీ కృషిని ప్రశంసించుచున్నాము. శాంతి, అభ్యున్నతులకోసం బ్రిటన్, మలయాలు చాలా సంవత్సరాలు కృషి చేసినవి. అవసరం వచ్చినప్పుడు స్వాతంత్ర్య పరిరక్షణకుగట్టిగానిలబడినాము మలేయా విషయంలో జరిగినట్టే మలేసియా విషయంలో కూడా జరుగుతుంది".

## మలేసియా వివాద పరిష్కారానికి జపాన్ ప్రధాన మంత్రి కృషి

టోకియో, సెప్టెం 21

మలేసియా వివాదం స్నేహపూర్వకంగా పరిష్కారమయ్యే అవకాశాలను జపాన్ ప్రధాన మంత్రి ఇకడియా సోమవారంనాడు ఇండొనీషియా, ఫిలిప్పీన్స్ సందర్శించనున్న సందర్భంలో కనుగొనగలరని తెలుస్తున్నది.

## సాంకేతిక లిపి

ఆకాశవాణి ఉపయోగించ యేర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతము, జానపద సంగీతం మొదలైన పద్ధతుల సంగీత రచనలు సేకరించి వాటి ఆధారంగా ఆకాశవాణి విస్తృత పద్ధతిలో కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నది. వాటిని దీర్ఘకాలంపాటు భద్రపరచాలన్నా, సక్రమంగా వినియోగించుకోవాలన్నా, సరియైన సాంకేతిక స్వరలిపి వేసి ఉండకోవాలి. సంగీతానికి సంబంధించిన కేంద్ర సలహా మండలి ఈ నెల 22, ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరిపే సమావేశంలో వివిధ విషయాలతో పాటు యిది కూడా చర్చిస్తారు.

ఎక్కువగా ప్రచారములో లేని "రాగాల"కు సంగీతరీత్యా వున్న విలువను నిర్ణయించటము గోవాలోను, కేరళలోను వున్న క్రిస్టియనులు, అటు నాగాలు, మిజోలు పాడే రాగాలు, సంగీతంలో అనుసరించే బాణీలను సేకరించటం మొదలయిన విషయాలను గూడా ఈ మండలి చర్చిస్తుంది.

కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

## జంట నగరాలలోని అశ్లీల సాహిత్యం జప్తు

పదిమంది విక్రేతల అరెస్టు

హైదరాబాద్, సెప్టెం 21

పోలీసులు జంటనగరాలలోనిపుస్తకదుకాణాలపై నిన్న దాడిజరిపి అసభ్యకర సాహిత్యాన్ని స్వాధీనపరచుకున్నారు ఇలాంటి అసభ్యకర పుస్తకాలు అమ్మి అధికంగా లాభాలు ఆర్జిస్తున్న దుకాణదారులు ఈ దాడివల్ల తీవ్రంగా విభ్రాంతి చెందారు. పోలీసులు 257 పుస్తకాలను, ఎక్కువగా తెలుగు పుస్తకాలను స్వాధీనపరచుకున్నట్టు, అట్టిపుస్తకాలు అమ్మినవారన్న ఆరోపణపై పదిమందిని అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది. అతర్వాత వారిని జామీనుపై విడుదల చేశారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చంద్రయ్య ఇంకా దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ అశ్లీల సాహిత్య విషయము గురించి ఇటీవల ఒక శాసన సభ్యుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. అట్టి అసభ్యకర సాహిత్యానికి సంబంధించిన ఒక పుస్తకంప్రతిని వారాముఖ్యమంత్రికికూడా సమర్పించారాయన.

ఈ పుస్తకాల మీద రచయిత పేరుకానీ, ప్రచురణకర్త పేరుకానీ, ప్రెస్సు పేరుగానీ లేదు. విజయవాడనుండి ఇట్టి పుస్తకాలు రాజధానికి దిగుమతి అవుతున్నాయని పేర్కొనబడుతున్నది. ఈదాడులసందర్భంలో ఉర్దూపుస్తకాలు మాత్రం ఏవీ ఇప్పు కాలేదు.

# మీరట్ వరదలలో 68 మంది మృతి

## 32600 ఇండ్లు నేలమట్టం: లక్షన్నర ఎకరాల భూమికి తీవ్రనష్టం

మీరట్, సెప్టెం 21

మీరట్ జిల్లాలో ఇటీవల సంభవించిన వరదలలో 68 మంది చనిపోయి వుంటారని తెలుస్తున్నది.

ఈ వరదలలో 283 పశువులుకూడ మృతిచెంది ఉంటాయని తెలుస్తున్నది. 550 గ్రామాలకుపైగా, మరియు ఒకలక్ష 30 వేల ఎకరాల భూమి ఈ వరదలవల్ల, అతివృష్టివల్ల తీవ్రనష్టానికి గురిఅయినది. 32600 ఇండ్లకుపైగా నష్టం సంభవించడమో, నాశనం కావడమో జరిగి ఉంటుంది. వరదల కారణముగా అలిఘడ్ జిల్లాలో ఇండ్లుకూలి 14 మంది చనిపోయారు. లక్షరూపాయలు తకావీ క్రింద ఇవ్వబడినవి. రు. 25వేలు ఇండ్లమరమ్మత్తుకు ఇవ్వబడినవి.

ఇంతవరకు మూడు వేల మందికి పైగా వరద ప్రాంతాలనుండితరలించబడ్డారు, సైనిక, పౌర అధికారులు అహర్నిశలు సహాయక చర్యల జరుపుతూనే ఉన్నారు.

## సిల్చార్ ప్రాంతాలలో సాయుధ విద్రోహుల సంచలనాలు

షిల్లాంగ్, సెప్టెం 21

కరిమ్‌గంజ్, సిల్చార్ ప్రాంతాలలోని శాంతిని, ప్రశాంతతను కల్లోలం చేయడానికిగాను ఆ ప్రాంతాలలో సాయుధ విద్రోహకారులుఇంకాతిరుగుకున్నారున వాటిని అశాంతికర ప్రాంతాలుగా పేర్కొంటూ అస్సాం గవర్నరు నిన్న గజెట్‌లో ప్రకటించారు.

అవసరమైతే పౌర అధికారులకు సహాయం చేయడానికి సాయుధ బలగాలు రప్పించవచ్చని పేర్కొన్నారు.

అభివృద్ధి కృషి అంతర్జాతీయ కేంద్రాన్ని నెలకొల

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
ఆదివారము * 22-9-1963 * హైదరాబాదు

# జాతీయస్థాయిలో నాటకరంగపునరుద్ధరణకు డ్రామా ఎజ్యుకేషన్ కమిటి కృషి

సెప్టెంబరు 2 నుండి సెప్టెంబరు 7 వరకు నారాయణగూడ వై. ఎం. సి.ఎ. హాలులో డ్రామా ఎజ్యుకేషన్ కమిటీ ఆధ్వర్యమున నిర్వహింపబడిన పటనా విద్యావారము విజయవంతంగ ముగిసింది. ప్రజానీకాన్ని ఉత్తమనాటక ప్రదర్శనలపట్ల అభిముఖులు కావించుట, యువకులలో నాటకకళపట్ల శాస్త్రీయ దృక్పథం పెంపొందించుట, తెలుగు నాటకరంగానికి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ విలువలు కూర్చుప్రధాన లక్ష్యములతో ఉన్నత విద్యావంతులు, విదేశాలలో అనుభవజ్ఞులు, అమెచ్యూరు సభ్యులతోకూడిన యీకమిటీ ఆధ్వరలో రాష్ట్రస్థాయిన డ్రామా ఎజ్యుకేషన్ సొసైటిగ రూపొంది, ఆంధ్రప్రదేశ్ థియేటరుకు అధునాతన రీతిను కూర్చగలదని ఆశింపవచ్చును. పటనటి సమావేశంలో అధ్యక్షతవహించిన నాట్య విద్యాలయ డైరెక్టర్ శ్రీ ఎ. ఆర్. కృష్ణ తన ప్రసంగంలో రాష్ట్రం వచ్చేసంవత్సరం నుండి జాతీయ నాటక సప్తాహోత్సవమును ప్రారంభించాలని సూచించారు.

## పటనావిద్యా ప్రదర్శనం

శాస్త్రీయనటనా పద్ధతులకు సంబంధించిన నాటక విద్యా ప్రదర్శనము పెక్కుకళాశాలల నాకర్షించుటకు కారణము ప్రాచ్యపశ్చిమ థియేటర్ల విశిష్టతను సమన్వయపరచి నాటకకళ యొక్క విశ్వస్వరూపాన్ని బహిర్గతము చేసే సాహిత్య, చరిత్ర, సహాయకసాధనముల సజీవ దృశ్యపరిచయమే. బ్రిటిషు కౌన్సిల్, అమెరికన్ కల్చరల్ సెంటర్, మద్రాసుశకుంతల నాటక అకాడమిల సంయుక్తాధ్వర్యమున యేర్పాటుచేయబడిన యీప్రదర్శనమందు, నటనా వైవిధ్యాన్ని శాస్త్రీయపద్ధతులలో చిత్రించిన ఫిల్ము ప్రదర్శనములు, ఇంగ్లాండులో 8సంవత్సరములనుండి ఎడతెగకుండ చూపబడుచున్న "మైఫెయిర్ లేడి" ఓపెరా రికార్డులపై ప్రత్యేకతను కూర్చాయి.

నాటక వారోత్సవ సందర్భములో ఉన్నత పాఠశాలలు-కళాశాలలమధ్య ఏక పాత్రాభినయపోటీలు నిర్వహింపబడడం ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతర్వాత ప్రప్రథమమని పేర్కొనవచ్చును.

## ఏకపాత్రాభినయ పోటీలు

ఏకపాత్రాభినయములో దక్షిణ భారతములో నాలుగు దశాబ్దములు అద్వితీయ స్థానమలంకరించిన ఘన్ డాక్టర్ చంద్రశేఖరం దీనికి ప్రత్యేక శోభను కూర్చినవారు. భారతదేశ సాంస్కృతిక ప్రతినిధివర్గంలో సభ్యుడుగా డాక్టర్ చంద్రశేఖరం చైనాలో పెక్కు ప్రదర్శనలిచ్చి అంతర్జాతీయఖ్యాతిని గాంచారు. ఉత్తరభారత ప్రధాన భాషయైన హిందీలో కూడ శ్రీచంద్రశేఖరం అభినయ ప్రదర్శన మిచ్చేటట్లయితే దేశమంతయు వారి ప్రతిభను గుర్తించియుండెడిది.

శకుంతల అకాడమి డైరెక్టరుగ శ్రీ చంద్రశేఖరంమరాసురాష్ట్రము లోపలె ఆంధ్రప్రదేశ్‌లోకూడ నాటకరంగంలో తగు ఔన్నత్యము సాధించాలనే అభిమానముతోనే యీ నాటక విద్యావారాన్ని రాజధానిలో యేర్పాటుచేయుటకు తీవ్ర కృషి చేశారు.

ఏకపాత్రాభినయములో జంటరాలలోని 14 విద్యాసంస్థలు పాల్గొన్నవి. ఇందు ప్రథమ బహుమతి పొందిన నూంసైన్సు కాలేజి విద్యార్థి కే. భాస్కర్ నటనలో కాక, లలిత సంగీతమందుకూడ బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించాడు. కేశవ మెమోరియల్ కళాశాల ఉన్నత పాఠశాలకు చెందిన కుమారి సావిత్రి మిక్కిలి ఉత్సాహముగల పాత్రధారిణి. "ఝాన్సీరాణి" అభినయము చేసి ద్వితీయ బహుమతి బడసినది. కుమ్మని పదేపదే పాత్రధారిణి నూతగొంటచే ప్రేక్షకులలో అలజడికి కారణము శిక్షితుల లోపమే. తృతీయ బహుమతి నందుకొన్న నల్లగుట్ట ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థి శ్రీ గోపాల్ "రాణా ప్రతాప్" పాత్రను తగు భావోద్రేకములతో నటించాడు. నటన పత్రిక ఎడిటర్ శ్రీ రామాచారి, శ్రీజయంతి శ్రీ రామమూర్తి, ఆర్. టి. సి ఉద్యోగి శ్రీ రావు జడ్జీలుగ వ్యవహరించారు.

## సాంస్కృతికప్రదర్శనం

కడపటిరోజున డ్రామాఎడ్యుకేషన్ కమిటీ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనములో కనీసం ఒక ఏకాంక నాటికయైనను లేకపోవుట లోపముగ ఉంది. డాక్టర్ చంద్రశేఖరం "తమిళ ఉద్యోగి తెలుగులో తర్జుమ" అభినయము మొదలగు పాత్రలు ప్రేక్షకుల మన్ననలందు కొన్నను, శ్రీ టంగుటూరి ప్రకాశం పాత్ర ఔచిత్యముగ కనబడలేదు. శ్రీ పెమ్మరాజు రామారావుచే "ఫెన్ పెట్టు హజ్బండ్" శ్రీ యస్. నారాయణదాసుచే "మైలాక్" కుమారి చాగంటి విజయలక్ష్మి, ఏ. సలేజాలజాన పదనృత్యాలు, కుమారి చెలువరాజ్ ఫిల్ముడ్యాన్స్, శ్రీ రామకృష్ణ వాద్య ప్రదర్శనము, శ్రీ డి. కామేశ్వరరావు శబ్దానుకరణ, శ్రీభాస్కర్ బహుపాత్రాభినయము, శ్రీమతి సరోజిని పాండురంగారావు గానము నూతన ఆర్టిస్టుల కళాశక్తులను ప్రేక్షకుల సమక్షాన డ్రామా ఎడ్యుకేషన్ కమిటీ ప్రవేశపెట్టగలిగింది.

రాజధానిలోని కళాప్రియులు హాజరైన యీప్రదర్శనమునకు అధ్యక్షత వహించిన మద్రాసురాష్ట్రానికి చెందిన మాజీ పార్లమెంటు కార్యదర్శి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య బహుమతి ప్రదానముచేయుటేకాక, సంస్థచేపట్టిన కళాకార్యక్రమము రాష్ట్రంలో నూతన అధ్యాయమును సృష్టించగలదనే ఆశాభావము వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షతవహింపవలసిన రాష్ట్ర న్యాయ, పౌర సమాచార శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మద్రాసునుండి తమ శుభాకాంక్షలు తంతివార్త ద్వారా నందజేశారు;

## "నటన"పై గోష్ఠి

ఉత్సవ సందర్భంలో ఏర్పాటుచేయబడిన "నటన" గోష్ఠికి అధ్యక్షతవహించిన శ్రీ ఎ.ఆర్. కృష్ణ తమ ప్రసంగంలో "నటన కళాశాస్త్రముల మేళవము"గ పేర్కొన్నారు. గోష్ఠిలో పాల్గొన్న శ్రీ పి. శ్రీరామశాస్త్రి, "ఉపాధ్యాయుడు, అర్చకుడు, రాజకీయ వేత్త, నటకులకు సరియైనఅదనులో సరియైన భావోద్రేకములవసరమనియు" మ్యూజికల్ స్కేల్స్ విజ్ఞానము, పాణిణీయామాత్యసనము నటకునకు ప్రభావితమైన మూర్తిత్వాన్ని కూర్చుతున్నాయనియు గమనించారు.

ఢిల్లీ నేషనల్ స్కూల్‌లో శిక్షణ పొందిన నాట్య విద్యాలయ ఉపన్యాసకులు శ్రీ యస్. గోపాలమూర్తి "నటన సాంకేతికాత్మకము, భౌతిక మానసిక రసానుభూతాత్మకము, విశ్వప్రమేయమని" ఉద్ఘాటించారు.

"మేకప్" అవశ్యకతపై శ్రీ హెచ్.వి. శర్మ ప్రసంగించుచూ, పాత్రిలో విలీనమగుటకు అవసరమైన "మేకప్" దృశ్యవాస్తవికతకు దోహదమివ్వగలదనియు, స్వల్పాతి స్వల్పఅంశములపట్ల జాగ్రత, రంగుల వినియోగము, దుస్తులన్నికలో వర్గము, పుక్కిబాహ్యాకర్షణ, లెక్చరర్ మేకప్‌లో ప్రధానాంశములని స్పష్టంచేశారు.

శ్రీమంత్రి శ్రీనివాసరావు "స్లైడ్ ప్రొడక్షన్"పై మాట్లాడుచూ, దచితసంభాషణ, భావగర్భిత అవయవముల కదలిక, సన్నివేశములకు తగినదుస్తులు, సహజ నటనా శిక్షణము, వివిధ దృశ్యములలో శిక్షణ కారణము శిక్షితుల లోపమే, తృతీయ బహుమతి నందుకొన్న నల్లగుట్ట ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థి శ్రీ గోపాల్ "రాణా ప్రతాప్" పాత్రను తగు భావోద్రేకములతో నటించాడు. నటన పత్రిక ఎడిటర్ శ్రీ రామాచారి, శ్రీజయంతి శ్రీ రామమూర్తి, ఆర్. టి. సి ఉద్యోగి శ్రీ రావు జడ్జీలుగ వ్యవహరించారు.

## సాంస్కృతికప్రదర్శనం

కడపటిరోజున డ్రామాఎడ్యుకేషన్ కమిటీ నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనములో కనీసం ఒక ఏకాంక నాటికయైనను లేకపోవుట లోపముగ ఉంది. డాక్టర్ చంద్రశేఖరం "తమిళ ఉద్యోగి తెలుగులో తర్జుమ" అభినయము మొదలగు పాత్రలు ప్రేక్షకుల మన్ననలందు కొన్నను, శ్రీ టంగుటూరి ప్రకాశం పాత్ర ఔచిత్యముగ కనబడలేదు. శ్రీ పెమ్మరాజు రామారావుచే "ఫెన్ పెట్టు హజ్బండ్" శ్రీ యస్. నారాయణదాసుచే "మైలాక్" కుమారి చాగంటి విజయలక్ష్మి, ఏ. సలేజాలజాన పదనృత్యాలు, కుమారి చెలువరాజ్ ఫిల్ముడ్యాన్స్, శ్రీ రామకృష్ణ వాద్య ప్రదర్శనము, శ్రీ డి. కామేశ్వరరావు శబ్దానుకరణ, శ్రీభాస్కర్ బహుపాత్రాభినయము, శ్రీమతి సరోజిని పాండురంగారావు గానము నూతన ఆర్టిస్టుల కళాశక్తులను ప్రేక్షకుల సమక్షాన డ్రామా ఎడ్యుకేషన్ కమిటీ ప్రవేశపెట్టగలిగింది.

రాజధానిలోని కళాప్రియులు హాజరైన యీప్రదర్శనమునకు అధ్యక్షత వహించిన మద్రాసురాష్ట్రానికి చెందిన మాజీ పార్లమెంటు కార్యదర్శి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య బహుమతి ప్రదానముచేయుటేకాక, సంస్థచేపట్టిన కళాకార్యక్రమము రాష్ట్రంలో నూతన అధ్యాయమును సృష్టించగలదనే ఆశాభావము వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షతవహింపవలసిన రాష్ట్ర న్యాయ, పౌర సమాచార శాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మద్రాసునుండి తమ శుభాకాంక్షలు తంతివార్త ద్వారా నందజేశారు;

## "నటన"పై గోష్ఠి

ఉత్సవ సందర్భంలో ఏర్పాటుచేయబడిన "నటన" గోష్ఠికి అధ్యక్షతవహించిన శ్రీ ఎ.ఆర్. కృష్ణ తమ ప్రసంగంలో "నటన కళాశాస్త్రముల మేళవము"గ పేర్కొన్నారు. గోష్ఠిలో పాల్గొన్న శ్రీ పి. శ్రీరామశాస్త్రి, "ఉపాధ్యాయుడు, అర్చకుడు, రాజకీయ వేత్త, నటకులకు సరియైనఅదనులో సరియైన భావోద్రేకములవసరమనియు" మ్యూజికల్ స్కేల్స్ విజ్ఞానము, పాణిణీయామాత్యసనము నటకునకు ప్రభావితమైన మూర్తిత్వాన్ని కూర్చుతున్నాయనియు గమనించారు.

ఢిల్లీ నేషనల్ స్కూల్‌లో శిక్షణ పొందిన నాట్య విద్యాలయ ఉపన్యాసకులు శ్రీ యస్. గోపాలమూర్తి "నటన సాంకేతికాత్మకము, భౌతిక మానసిక రసానుభూతాత్మకము, విశ్వప్రమేయమని" ఉద్ఘాటించారు.

"మేకప్" అవశ్యకతపై శ్రీ హెచ్.వి. శర్మ ప్రసంగించుచూ, పాత్రిలో విలీనమగుటకు అవసరమైన "మేకప్" దృశ్యవాస్తవికతకు దోహదమివ్వగలదనియు, స్వల్పాతి స్వల్పఅంశములపట్ల జాగ్రత, రంగుల వినియోగము, దుస్తులన్నికలో వర్గము, పుక్కిబాహ్యాకర్షణ, లెక్చరర్ మేకప్‌లో ప్రధానాంశములని స్పష్టంచేశారు.

శ్రీమంత్రి శ్రీనివాసరావు "స్లైడ్ ప్రొడక్షన్"పై మాట్లాడుచూ, దచితసంభాషణ, భావగర్భిత అవయవముల కదలిక, సన్నివేశములకు తగినదుస్తులు, సహజ నటనా శిక్షణము, వివిధ దృశ్యములలో అలజడికి కారణము శిక్షితుల లోపమే. తృతీయ బహుమతి నందుకొన్న నల్లగుట్ట ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థి శ్రీ గోపాల్ "రాణా ప్రతాప్" పాత్రను తగు భావోద్రేకములతో నటించాడు. నటన పత్రిక ఎడిటర్ శ్రీ రామాచారి, శ్రీజయంతి శ్రీ రామమూర్తి, ఆర్. టి. సి ఉద్యోగి శ్రీ రావు జడ్జీలుగ వ్యవహరించారు.

## 'పీపుల్స్ థియేటర్' ఉద్యమం విస్తృతి

నాటక విద్యావారాన్ని ప్రారంభించేస్తూ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు కమిటి లక్ష్యాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో "పీపుల్స్ థియేటర్స్" ఉద్యమము విస్తృతము చేయవలసిన ఆవశ్యకతనుగురించి ఉద్ఘాటించారు 17 లక్షల రూపాయల వ్యయముచేసి రవీంద్రనాథ్ ఠాగూరుస్మారకార్థం నగరంలో నిర్మింపబడిన రవీంద్రభారతిలో ఎక్కువ ప్రేక్షకులు కూర్చోనుటకు సౌకర్యము లేదనియు, ఈ నేషనల్ థియేటర్‌కు సంవత్సరానికి రు.50వేలు నిర్వహణకు అదనముగ రాష్ట్ర ప్రభుత్వము మంజూరుచేసినదని వెల్లడించారు.

రవీంద్రభారతిలోని హాలుస్టేజీప్రజాసంస్థ నిర్వహిస్తే సముచితంగ ఉండగలదని సలహాయిచ్చారు. రవీంద్రభారతి సంస్థయే, నాటక నిర్మాణప్రదర్శనములను యేర్పాటుచేసిన ఆర్థిక స్తోమత చేకూరగలదని భావించారు. ప్రత్యేక డ్రామా ట్రూప్‌ను డ్రామా ఎజ్యుకేషన్ కమిటీ సహకారముతో రవీంద్రభారతి సిద్ధముచేసిన రాజధానిలోనే కాక జిల్లాలలో కూడా నాటకకళావ్యాప్తికి దోహదము కాగలదని విద్యామంత్రి వక్కాణించారు.

బొంబాయి, మద్రాసువంటి రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన రాష్ట్రంలో లలితకళల ప్రగతితక్కువ స్థాయిలో నున్నదనియు, నాలుగవప్లానులో యీ అభివృద్ధి కవసరమైన గ్రాంట్లనురాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగలదని ఆశించారు. సాహిత్య అకాడమి, సంగీత అకాడమి, లలితకళల అకాడమీలకు మొత్తము సంవత్సరానికి రు. 2,25లక్షలు ప్రభుత్వం గ్రాంటు నిచ్చుచున్నదని శ్రీ పి. వి. జి. రాజు వెల్లడిచేశారు.

## లలిత కళల ఔన్నత్యమే సహజ ప్రగతికి గీటురాయి

సాహిత్య అకాడమి అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిరాకతో వివిధ అకాడమీల కార్యక్రమాలు ఉజ్వలమానం కాగలవని ఉద్ఘాటించారు. సమాజంలోనైనా లలిత కళలలో సాధింపబడిన ఔన్నత్యమే సమాజప్రగతికి గీటురాయిఅని విద్యామంత్రి ప్రకటిస్తూ, కమ్యూనిస్టు దేశాలకు మకుటమైన సోవియట్ రష్యాలోకూడ థియేటరుఉద్యమం అత్యంత ప్రజాప్రాపకము బడసిన దనియు, మార్క్సిస్టు స్టేట్ స్థాపకుడు లెనిన్ కూడా సారస్వత, లలిత కళలపట్ల సామాన్య మానవునికి ఆసక్తి ఉంటేనే నిజమైన సృజనాత్మక అభివృద్ధి సాధ్యమని ప్రకటించినతుల ఉదహరించారు.

అష్ట వర్ష ప్రణాళికల ద్వారా రష్యాలో ఆర్థిక లలిత కళల అభ్యుదయ సమన్వయము, మానసిక సమత్వముల సిద్ధి చేకూరినదని శ్రీరాజు స్పష్టం చేశారు. విద్యకొరకు రష్యాలో దేశ బడ్జెటులో 40 శాతము కేటాయింపబడియుండగా, మన దేశములో 19 4 శాతము మాత్రమే ఉన్నదని, సాంస్కృతిక కార్యక్రమాలు సాంఘిక సంక్షేమ బడ్జెటులో అత్యంత ప్రాధాన్యం వహించాలని పొచ్చరించారు.

## రాష్ట్రంలో నాటక ప్రదర్శనల చరిత్ర

నాటకకళ నటరాజ నృత్యంతోనే ఆరంభమై సాంస్కృతిక ఆధ్యాత్మికాభివృద్ధుల ప్రతీకలకమనియు, ప్రపంచములో గ్రీకునాటకకళ మహోన్నత శిఖరాల నందుకొన్నదనియు, రాష్ట్ర ఎక్సయిజ్, మద్యపాన నిషేధ శాఖల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షోపన్యాసములో ప్రస్తావించారు.

గ్రీకు నాటకాలలో విషాదాంతము సాంప్రదాయమై యుండగా, భరత నాట్యశాస్త్రములో అట్టి సాంప్రదాయము నిషేధింపబడినదనియు లేకున్న శాకుంతలము, రామాయణం వంటి కావ్యాలు విషాదాంతములై యుండెడివేమో అని మంత్రివ్యాఖ్యానించారు. తెల్గాన్రుషా "నాటకము సారస్వత సృష్టియొక్క పరిపూర్ణతా స్వరూపమే" యని పేర్కొని నటుల శ్రీ అప్పారావు ఉదహరిస్తూ, ఉన్నతోద్రేకములను విశుద్ధంచేసే ప్రభావం కలిగి మానవత్వ విలువలకు, జీవిత వేదాంతమునకు నాటకము ప్రతిమూర్తియని వివరించారు.

ఆంధ్రదేశంలో ప్రదర్శింపబడిన ప్రథమనాటకము "మంజరీమాధురి"యనియు, 1860లో తెలుగునాటకరంగమారంభమైనదనియు, రామమహేంద్రవరము నాటకకళా కేంద్రముగ పెక్కుసంవత్సరాలు ప్రఖ్యాతి వహించినదనియు, 1888 లో తొలి సంస్కృతనాటకము రచింపబడినదని మంత్రిపేర్కొన్నారు. 1894లో ఆనంద గజపతితొలి నాటకాన్ని ప్రదర్శించారనియు, తిరుపతి వేంకటేశ్వర కవులనాటకాలు ప్రజాబాహుళ్యాన్ని ఆకర్షించాయనియు, శ్రీ హరిప్రసాదరావు ప్రాచీనాటక రంగంలో ప్రముఖపాత్రవహించారనియు, ధర్మవరం కృష్ణమాచార్యులు సుమారు 60 తెలుగు నాటకాలు వ్రాసినారనియు, కృష్ణమాచార్యులకు పూర్వము గద్య నాటకమే వ్యాప్తంలో ఉండేదని శ్రీ అప్పారావు వెల్లడించారు,

ఆంధ్ర నాటకరంగంలో బళ్లారి రాఘవాచారి అగ్రస్థానము నందుకొని, నూతనశకము స్థాపించారనియు అంతకుపూర్వము కేవలము సాత్విక భావనయమే నాటక స్వరూపముగ ఉండేదనియు, గురుజాడ అప్పారావు కన్యాశుల్కము వ్యావహారిక భాషలో తొలి తెలుగునాటకమనియు, టంగుటూరి ప్రకాశం రాజకీయ ప్రముఖులే కాక నటి పాత్రధారణలోకూడ ప్రతిభావంతులనియు, 1928 లో నాటకకళాపరిషత్తు ప్రారంభింపబడి, 1930 లో శ్రీ రాజమన్నార నాటకరచనలకు ఉపక్రమించారనియు, అదే సంవత్సరంలో చలనచిత్రాలుకూడ ప్రవేశపెట్టబడ్డాయనియు మంత్రి అప్పారావు వివరించారు.

నాటకకళాపరిషత్తుకు 1948 నుండి శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షులు. ప్రఖ్యాత కుటుంబ థియేటర్ సంస్థ సురభిసంచార నాటకకంపెనీ సుమారు 40 డ్రామాలు ప్రదర్శించి ఆంధ్ర ప్రజానీకపు అత్యంతాదరాభిమానాలను, ప్రశంసలను అందుకొన్నదని మంత్రి వెల్లడిచేశారు. నాటకకళా పరిషత్తు తెలుగు నాటకానికాధునిక స్వరూపాన్ని యిచ్చినది. దైవికతీవిత సమస్యలను ఇతివృత్తంగా, వ్యావహారిక భాషలో క్రొత్తనాటకాల రచన ప్రదర్శనలను ప్రోత్సహిస్తూ సుమారు 150 నూతన నాటకముల ప్రచురింపబడుటకు పరిషత్తు దోహదముచేసినది.

## 30 రిహార్సళ్ళు

స్త్రీ పాత్రలకు స్త్రీలే ధరించాలనే నియమాన్నికూడ విధించింది. ఒక నాటకాన్ని ప్రథమ ప్రదర్శనకు తెచ్చేటందుకు సుమారు 30 రిహార్సళ్ళయినా అవసరమని, అయ్యే ఖర్చు రూ 5000 ఉండగలదని మంత్రి అంచనా వేశారు. శ్రీ పృథ్వీరాజ్, శ్రీ శాంతారావువంటి అగ్రనటులు ఆంధ్రదేశము సందర్శించి యిచటి థియేటరుస్థాయిని మిక్కిలి శ్లాఘించినటుల శ్రీ అప్పారావు ప్రకటించారు. పరిషత్తు

(మిగత 30వ పేజీలో)

సీరియల్ నవల

# మనుషులు-మనసులు

శ్రీమతి మునుపల్లె సరోజినీదేవి

(క్రితం ఆదివారం తరువాయి)

"అదే నేనూఅడుగుతున్నా. అందులోనే ఆయన ఔదార్యం ప్రతిఫలిస్తోంది. అందుకే ఆయన కోరక పోయినా, వదిన అడ్డుచెప్తున్నా నేను పట్టు పట్టుతున్నది. వదిన నీవు ఈగడప విడిచిపెట్టి వెళ్ళావో నామీదఒట్టే"

"అంతమాట అనకు మరిదీ! పరిస్థితుల్నిపట్టి మసులుకోవాలి బాబూ. నామాట విను నన్ను అడ్డగించకు. ఫోనీ-" కౌసల్య కంఠంపూడి మాటలు తడబడుతున్నాయి.

"ఏమిట్రా అది" అంటూ జానికమ్మ అక్కడికి వచ్చింది.

"ఏమి లేదమ్మా. వదిన వెడతానంటుంటే వీలులేదంటున్నాను నేను"

"నీకేం తెలుసురా పిచ్చికొయ్యా. అది వెడతానంటే వెళ్ళనీ" అన్నది జానికమ్మ నవ్వుతూ.

"ఉహూ. ఎక్కడికి వెడుతుందమ్మా"

"వాళ్ళ అక్కల దగ్గరికో, అన్నల దగ్గరికో కావచ్చు"

"ప్చ్. లాభంలేదమ్మా. చెల్లెలిమీద అభిమానం ఉంటే వాళ్ళే పిలుచుకెళ్ళరా? పిలవకుండావెళ్ళటం మంచిది కాదమ్మా. వాళ్ళు ఎంత నీచంగా చూస్తారో—" మోహన్ గొంతు బొంగురుపోయింది.

"తోడపుట్టినవాళ్లే నీచంగా చూస్తారని భయపడితే పరాయివాళ్లు బాగా చూస్తారటరా. పిచ్చివాడా" జానకమ్మ గలగల నవ్వేసింది.

"అవునయ్యా మరిదీ. మీఅన్నగార్లిద్దరూ ఊరుకుంటే మధ్య నీకెందుకయ్యా" అన్నది సుమిత్ర.

"పెద్దవాళ్లు తప్పు చేస్తే అందరూ ఆమార్గాన్నే అవలంబించాలా? నీకు తెలీదు వదినా, నీవూరుకుండూ. మీ కంత కష్టంగా ఉంటే నా సంపాదనలోనే పోషిస్తాను. అన్నకి పుట్టబోయే పాప పెద్దవాడయ్యేదాకా పిల్లిద్దరి భారం నేనే వహిస్తాను" అన్నాడు మోహన్.

"ఊ, సరే"నంటూ మూతి త్రిప్పుకుటూ వెళ్ళిపోయింది సావిత్రి.

"ఎలాగైనా ఏడవండి. ఈకొంపలో పెద్దవాళ్లమాట విందాం, చేద్దాంఅన్న జ్ఞానం ఒక్కళ్లకీలేదు. ఎవరిష్టం వాళ్లది. సరే కానివ్వండి" అన్నది జానికమ్మ తన కోపాన్నంతా వెళ్ల గ్రక్కలేక సతమతమవుతూ.

కౌసల్య భయపడుతూ భయపడుతూ వరండాలోనే ఉండిపోయింది గదిలోకి వెళ్లే ధైర్యంలేక సుచులు తలక్రింద పెట్టుకొని మేను వాల్చింది.

చల్లటి పైరుగాలి మెల్లగావచ్చి జోకొట్టింది కౌసల్యని.

ఆరాత్రే సుమిత్ర మాధవరావుతో అన్నది.

"విన్నారా?"

"ఏమిటో?" కనుబొమ్మలు ముడివడ్డాయి మాధవరావుకి.

"అదే-మీ మరదలు సంగతి-"

"ఏమరదలు?" అర్థంకానట్లుమాచేడు భార్య కళ్ళల్లోకి.

"అబ్బ. ఏమీతెలీనట్లు నటిస్తారేం? మీ రెడో తమ్ముడిభార్య"

"ఆ, అయితే ఏమైంది?"

"ఏమికావాలో అదే అయింది. మూడు నెలలగర్భిణిట"

"ఎవరన్నారు?"

"ఎవరేమిటి? డాక్టరు కమల అన్నదట. మాధవితీసుకుపోయి చూపించి వచ్చింది"

"అలాగా? అయితే మంచిదేగా"

"నాముఖంలా ఉంది. మరిది చనిపోయి మూడునెలలైందిగా"

"అయితే—"

"మరీరెండకీ మూడునెలలు."

"కావచ్చు"

"నాబొంద. ఏవిషయమైనా మీతో చెప్పినా ఒకటే, ఆగోడకి చెప్పినా ఒకటే—"

"అయితే మానెయ్యి. ఆ చెప్పడల చిందేమిటో సూటిగాచెప్తే అర్థమవుతుంది"

"అయితే మీకింకా అర్థంకాలేదన్న మాట. ఎంతబుద్ధి కుశలతగలవారండీ. మరిది రోగంతో చనిపోయాడుగా. అప్పుడే ఈవిడ పెడత్రోవలుపట్టిఉంటుంది. ఈవిడకి మూడునెలలు దానికి కారణం మరిదేనని ఆవిడనమ్మించాచూస్తోంది. అర్థమైందా యిప్పటికైనా?"

"ఆ"

"ఏవిటే?"

"ఏముంది? తమ్ముడు చనిపోయి మూడునెలలు. మరదలికి మూడునెలల గర్భిణి. ఇది సంభవమే. ఇందులో అనుమానించవలసిందేమీలేదు."

"నాతలకాయలాఊడి. మరిదికి రోగమయితే అవన్నీ అతగాడికి పట్టాయా? ఈవిడెలాఉంటే ఎవరికి తెలుసు? మీచిన్నతమ్ముడి మాటలు విన్నారా?"

"నేనెప్పుడు విన్నాను?"

"సరేలెండి. మీకుయి టివిషయాలు తెలుస్తాయా? అత్తగారువెళ్ళిపొమ్మన్నదీ కౌసల్యని. కౌసల్య వెళ్ళనని మొండికేసింది. మరిది అడ్డంవచ్చాడు. ఎవరికిష్టంఉన్నా లేకపోయినా తన సంపాదనతో పోషిస్తాడట"

"అలాగా?"

"అంటేనా? పుట్టబోయే పిల్లవాడ్ని పెంచిపెద్దచేసి చదువు సంధ్యలు నేర్పిస్తాడట"

"మంచిదేగా?"

"మీకు ఏమీఅర్థంకావు. అతనికేమి భాగంలేకపోతే ఎందుకు బోక్యంకల్పించుకుంటాడు?"

"అవును. అదినిజమే వాడువీడ్ని చదివించాడు. ఆకృతజ్ఞతతో చేస్తానంటున్నాడేమో"

"నాబొంద. ఇంతసృష్టంగా కన్పిస్తున్నా కృతజ్ఞతలు దయాదాక్షిణ్యాలు మీకుతోస్తాయి. స్వార్థమేమీ లేకుండాకేవలం కృతజ్ఞతతోఎవరైనా ఇంత భారము నెత్తినేసుకుంటారంటారా?"

"కామెర్లరోగికి ప్రపంచమంతా పచ్చగానే ఉంటుంది" అంటూనవ్వాడు మాధవరావు.

"అంటే—? మీఉద్దేశ్యం? నేను కామెర్లరోగినినా?" కోపంతో పెదవులు వణికేయి సుమిత్రకి.

"అబ్బే! ఎవరన్నారు? ఊరికే సామ్యం చెప్పాను. అంటే! ఆరోగం నీకున్నదని కాదు. స్వార్థపరులకి లోకమంతా స్వార్థంతో నిండినట్లుగానే కనిపిస్తుంది."

"అవునవును" పెద్ద దయాపరులు బయలుదేరారు. ఇంకేం మీరుకూడా పాపం మీచిన్నతమ్ముడి భారంలోసగం పంచుకోండి నిస్వార్థ జీవులు" హేళనగా నవ్వింది సుమిత్ర.

"అబ్బ! ఈవాదనలకేంగానీ నాకు నిద్రవస్తోంది. వస్తావాలేక లోకమర్మత్తునిగురించి దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చుంటావా?"

"మళ్ళీ ఎందుకలా తప్పుకుంటారు. దేనికీ సూటిగా సమాధానంచెప్పరేం?"

"ఏంచెప్పమంటావు?"

"ఆవిడిక్కడఉంటే మనకు అప్రదిష్ట కాదూ? ఆవిడ్ని పంపించటానికి ప్రయత్నంచెయ్యరేం."

"ఆదారికీలేని పరువు ప్రతిష్ఠలు నీకొక్కదానికే వచ్చాయా? అయినా ఆవిడబరువునీవేమోమోస్తున్నావనిఇంతగ బాధపడిపోతావ్? ఆబాధంతా నీ చిన్న తోడికోడలికి వదలిపెట్టు, గల గల నవ్వేడు మాధవరావు.

"నా ముఖం. దానికంత తెలివి తేటలు కూడానా? మొగుడు డాక్టరికి చూపించి రమ్మన్నాడట. ఈవిడకూడా వెళ్ళి చూపించివచ్చింది. భర్తపోషిస్తానని అంటుంటే పల్లెత్తిమాట్లాడదు. "ఏదో స్వంత అక్కగారు బాధపడిపోతున్నట్లు చూస్తుంది. స్వంత అక్కగారి బాధ్యతతనెత్తినపడ్డట్టే ప్రవర్తిస్తుంది. అంతేకాని పరాయిస్త్రీ విషయంలో భర్త యింత స్వతంత్రించి డబ్బుఖర్చు చెయ్యాబూనుతుంటే మాటమాత్రమైనా ఎదురుచెప్పదు ఒట్టి అమాయకురాలు. ఎవరైనా విప్పిచెప్తే విని తలఆడిస్తుంది. అంతేకాని స్వయంగాఆలోచించుకోదు. తానుగా ఏదీ నిర్ణయించుకోలేదు. అందుకే కౌసల్యఆటలు సాగుతున్నాయి"

ఊరికే ఇతర్లని నిందిస్తే నీకు ఒరిగేదేమిటి చెప్పు. నిజమింతోఅపద్ధమెంతో నీవు చూచావా? చెప్పు. ఊహాగానాలు చేసి పరుల ఊపిరెందుకు తీస్తావు?"

"అవును. అనండి. అందరూ నన్నే అనండి. మీరంతా పవిత్రులు. నేనే అందరికీ అపవాదులు అంటగట్టి అవమానం పాలుచేస్తున్నాను. సరే, నాదేం పోయింది. ఇంకా నాలుగురోజులుపోతే మీకే అర్థమవుతుంది" అంటూసుమిత్ర చెంగుపరుచుకొని మోచెయ్యితలక్రింద పెట్టుకొని పడుకున్నది.

"ఈ అలగటం దేనికీ? లోభికా రామాయణం ఎవరు చెప్పమన్నారు? ఎవరు మూతి ముడుచుకొమ్మన్నారు?"

"లోకాభిరామాయణమా? అవును మీకా కొంపలో జరిగే విషయాలన్నీ కాలక్షేపానికీ చెప్పే కథలుగానే కనిపిస్తాయి."

"సరే. ఇంతకీ ఇలావస్తావా? అలా కొంగుపరుచుకొని కోపం అభినయిస్తావా? ఏదోఒకటి తేల్చు, నాకు నిద్ర ముంచుకొస్తోంది. నీకేం, పగలు నిశ్చింతంగా నిద్రపోతారు, పగలంతా పనిచేసి, అలిసి, సొలిసి వస్తే అనవసర ప్రసంగాలు తెచ్చి అవస్థ పెడతావు; అవస్థపడతావు. దేనికో చెప్పరాదూ?"

"నా వన్నీ అనవసర ప్రసంగాలే లెండి. ఇక ఘర్షణ దేనికి? నిద్రపోండి. నాకూ నిద్రవస్తోంది." అంటూ సుమిత్ర కళ్ళు మూసుకున్నది,

## 5

సుమిత్రకి ఉక్రోషం వచ్చింది. కానీ ఎవరిమీద ప్రదర్శిస్తుంది?

"అక్కా, కూరలు తరగనా." అంటూ కౌసల్య వంటింట్లోక

# వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

**22-9-1963 ఆదివారమునుంచి 28-9-1963 శనివారము వరకు**

గ్రహగతి: మిథునములో రాహువు-సింహములో 23 నుంచి వక్రి బుధుడు-కన్యలో రవి-శుక్రులు 23 వరకు వక్ర బుధుడు-తులలో కుజుడు-ధనుస్సులో కేతువు-మకరములో శని-మీనములో గురుడు-తులా, వృశ్చిక, ధను,మ్మకరములలో చంద్రుడును సంచరించెదరు.

## మేషం:

అశ్విని-భరణి-కృత్తిక 1 పాదము

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. కాని ఇనుమడించిన కలహము, దుఃఖము, వైరము, క్లేశము సంప్రాప్తమవుతవి. 23 వరకు అభరణప్రాప్తి 23 నుంచి దరిద్ర దశ. 22, 28 తేదీలు మంచివి. అశ్విని-ఆకస్మిక ధన వ్యయము. 25 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి మనోనైకల్యము, భరణి-కించిద్ధనలాభము. 25 బంధు దర్శనము చంచలమనస్సు 26 ఇష్టమిత్ర గోష్ఠి చపలత్వము. కృత్రిక-యత్నీకృత కార్యాలస్యము. 26 బంధు దర్శనము దేవతాభక్తి ఇష్టమిత్ర గోష్ఠి కఠిన సంభాషణ.

## వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి మృగశిర 1, 2 పాదములు.

ఈవారము ధన ప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది కాని హాని, కలహము. కుటుంబ పీడ, చిత్తచాంచల్యము సంప్రాప్తమవుతవి. 23 వరకు దరిద్ర దశ 23 నుంచి సుఖము. 22,23,24,25 తేదీలు మంచివి. రోహిణి-క్రయవిక్రయ మూలక ధనలాభము. 22 ఇష్టమిత్ర గోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి. 26 బంధు దర్శనము మృదుమధుర పదార్థ భక్షణము. 27 ఇష్టమిత్రగోష్ఠిప్రియవస్త్ర ధారణ. మృగశిర-నూతన వ్యాపార ప్రయత్నము. 22 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 27 బంధుదర్శనమునాటకములు సినిమాలు చూచుట. ఇష్టమిత్రిగోష్ఠి నిర్మల మనస్సు.

## మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము, కాని లోకుల చూపులో చులకన యగుట, వైకల్యము, ద్విగుణీకృత భీతి, దుఃఖము, ధన నాశము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఇనుమడించినశుభము 23 నుంచి వ్యయము. 22, 23 తేదీలుతప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే అర్థిన్యత్న కార్యదీక్ష. 23 ఇష్టమిత్రిగోష్ఠి అన్యసహాయాపేక్ష. 27 బంధుదర్శనము నాట్యదర్శనము 28 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ. పునర్వసు-వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 23 బంధు దర్శనము ధన లాభము 24 ఇష్టమిత్ర గోష్ఠి స్వకార్యానుకూల్యము 28 బంధు దర్శనము అన్యస్థల నివాసము ఇష్టమిత్ర గోష్ఠి స్వేచ్ఛా విహారము.

## కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. సంతాన యోగ క్షేమములు మేలుగా ఉంటవి. కాని శత్రుభీతి, హాని, దండుగలు సంప్రాప్తమవుతవి. 23 వరకు వ్యయము 23నుంచి లాభము. 25, 26, 27, 28 తేదీలు మంచివి. పుష్యమి-నూతన కార్యనిర్మాణము. 24 బంధుదర్శనము అధిక వ్యయము ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ 28 బంధు దర్శనము ధనలాభము. ఆశ్లేష-స్వప్రజ్ఞా కార్యాలోచనము 24 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట 25 ఇష్టమిత్రిగోష్ఠి వృథాశ్రమ.

## సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. అదృష్టము కలసివస్తుంది. లాభము ఇనుమడించియుంటుంది. కాని హాని, భీతి, క్లేశము సంప్రాప్తమవుతవి. 23 వరకు ముప్పిరిగొన్న లాభము, 23 నుంచి నిర్బంధ పరిస్థితి 23, 28 తేదీలు మంచివి. మఘ- వంచకులైన మిత్రులవల్ల మోసము. 25 బంధు దర్శనము శరీరశ్రమ. ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చిన పని చేడుట. పుబ్బ-విచిత్ర వస్తులాభము. 25 బంధు దర్శనము సాధుజన సందర్శనము 26 ఇష్టమిత్ర గోష్ఠి చోరభీతి. ఉత్తర-రాజకీయ వ్యవహార భీతి. 26 బంధు దర్శనము దూరవార్తా శ్రవణము, ఇష్టమిత్ర గోష్ఠి ఇతరులవలన శ్రమ.

## కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమైనష్టముతో అంతమవుతుంది. ఆరోగ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని స్థానచలనము, పీడ, విరోధము, హాని, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 23 వరకు నిర్బంధ పరిస్థితి 23 నుంచి అనారోగ్యము. 23,24,25 తేదీలు మంచివి. హస్త-రాజకీయ వ్యవహారాటంకము. 22 ఇష్టమిత్రగోష్ఠి ధన వ్యయము. 26 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. 27 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. చిత్త-రాజకీయ వ్యవహార జయము. 22 బంధుదర్శనము ధనసిక్కచ్చి. 27 బంధు దర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము.

## తుల:

చిత్త 3,4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. సౌఖ్య ప్రదమైన కాలము. ఐశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఖేదము, అనారోగ్యము, సంతాపము, విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఇనుమడించిన అనారోగ్యము 23 నుంచి సంతోషము. 25.26 27 తేదీలు మంచివి. స్వాతి-రాజకీయ వ్యవహార జయము. 23 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము. 27 బంధుదర్శనము ధనలాభము. 28 ఇష్టమిత్రిగోష్ఠి కేళి విలాసము. విశాఖ-మిత్రజనసహాయము 23 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. 24 ఇష్టమిత్ర గోష్ఠి ఉత్సాహము 28 బంధుదర్శనము మతిమరపు ఇష్టమిత్ర గోష్ఠి కేళిలోలత్వము.

## వృశ్చికం:

విశాఖ 4 వ పాదము. అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము, సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని పొరభాటు, సంతాపము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఇనుమడించిన సంతోషము 23 నుంచి శత్రునాశము. 28వ తేదీ మంచిది. అనూరాధ-సంగీత సాహిత్య సరసల్లాపములయందు ఆసక్తి, 24 బంధు దర్శనము అన్యకులస్థులతో పరిచయము. ఇష్టమిత్ర గోష్ఠి మధురపదార్థ భక్షణము. 28 బంధు దర్శనము ధనలాభము. జ్యేష్ఠ-ప్రయత్నముతో కార్యసాధనము, 24 బంధు దర్శనము అమితాహార భక్షణము. 25 ఇష్టమిత్రిగోష్ఠి బద్ధకము.

## ధనుస్సు:

మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1పాదము.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయము ఇనుమడించియుంటుంది. కాని హాని, ద్విగుణీకృత భీతి, విడువనివ్యయము, అవమానము సంప్రాప్తమవుతవి. 23 వరకు శత్రునాశము 23 నుంచి విఘ్నములు. మూల-అకారణ శత్రుత్వము, 25 బంధుదర్శనము పుణ్యకథా శ్రవణము ఇష్టమిత్ర గోష్ఠి అతినిద్ర. పూర్వాషాఢ-ఆత్మబంధు వైషమ్యము. 25 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. 26 ఇష్టమిత్ర గోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము. ఉత్తరాషాఢ-ప్రాణమిత్ర వైషమ్యము. 26 బంధు దర్శనము సంఘములో గౌరవము ఇష్టమిత్రగోష్ఠి ముద వ్యవహారములు.

## మకరం:

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు. శ్రవణం, ధనిష్ఠ 1,2, పాదములు

ఈ వారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. స్త్రీ లాభము సమకూరుతుంది. కాని దరిద్రదశ, క్లేశము, ధన నాశము ఇనుమడించిన ఆపద సంప్రాప్తమవుతవి. 23 వరకు విఘ్నములు 23 నుంచి సంతోషము. 22 వ తేదీ మంచిది. శ్రవణం-ధన విషయమై ప్రయత్నము. 22 ఇష్టమిత్ర గోష్ఠి ఘనకార్య ప్రయత్నము. 26 బంధు దర్శనము సత్కథాశ్రవణము. 27 ఇష్టమిత్రిగోష్ఠి ఉల్లాసము. ధనిష్ఠ-మిత్రజనవశ కార్యానుకూల్యము. 22 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము. 27 బంధు దర్శనము వర్తక జనస్నేహము ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

## కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని శోకము, హాని, విడువని వ్యయము, అనారోగ్యము, భీతి సంప్రాప్తమవుతవి. 23 వరకు సంతోషము 23 నుంచి వ్యసనము, 23. 24, 25 తేదీలు మంచివి. శతభిషం-ఆకస్మిక రాజసన్మానము. 23 ఇష్టమిత్ర గోష్ఠి సాహస కార్యాచరణము. 27 బంధుదర్శనము శుభవార్తలను వినుట, 23ఇష్టమిత్రిగోష్ఠి, వినోద క్రీడాసక్తి. పూర్వాభాద్ర- యత్నీకృత కార్యసాధనము. 23 బంధు దర్శనము ధన లాభము 24 ఇష్టమిత్రిగోష్ఠి మధుర పదార్థ భక్షణము. 28 బంధుదర్శనము సంగీత సరసల్లాపములు ఇష్టమిత్రిగోష్ఠి స్త్రీ సౌఖ్యము.

## మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని త్రిప్పట, క్లేశము, కలహము, భీతి, అనారోగ్యము సంప్రాప్తమవుతవి. 23 వరకు వ్యసనము 23 నుంచి అభరణప్రాప్తి. 25,26, 27 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-స్వాధికారాభివృద్ధి. 24 బంధు దర్శనము అప్రియవార్తా శ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము, 28 బంధుదర్శనము, మానసోల్లాసము. రేవతి-మిత్రజన సల్లాపము. 24 బంధు దర్శనము అనవసర ప్రసంగములు 25ఇష్టమిత్ర గోష్ఠి తొందర మాటలు.

---

స్కెచ్:

# వేసవిలో వర్షం

వేసవికాలం. సాయంసంధ్యా సమయం. పశ్చిమాకాశం రక్తసిక్తమైఉంది. ప్రకృతి స్వచ్ఛమైన రాగి రంగు పులుము కుంది.

నగరం నడిబొడ్డుకు ప్రాగ్దిశమైలున్నర దూరమున ఉత్తర దక్షిణ ద్రువాల సూచికలా ఒక తారురోడ్డు. ఆరోడ్డు కంతగా రద్దీ లేనట్లుంది.

మార్కెటు గడియారము గంట గంటకు విన్పించినట్లు గంటకొకకారో, సర్వీసో, లారీయో చివరి కొక రిక్షాయో ఉత్తర దక్షిణాల నుండి రావడమో పోవడమో జరుగుతూంది.

రోడ్డు కిరుప్రక్కల వృక్షాలు నివాసాలు ఏర్పరచుకున్నవి. వాటి శాఖోపశాఖల దృష్ట్యా యేబది సంవత్సరాల ప్రాయము గావచ్చునని తోస్తున్నది. పచ్చపచ్చనిపత్రములతో నిండుగా ఉన్నప్పుడు పాంథులు వాటిని వేసిన పుణ్యమూర్తి ఎవరో వారి వంశం చల్లగా వర్ధిల్లాలిఅని భగవంతుని ప్రార్థించకుండా ఉండరు.

ఆకాశం అప్పటివరకు నిర్మలముగాఉంది. చీకటిక్రమంగా తన బలాన్ని పెంపుజేసుకో సాగింది. దానికి తోడుగా ఉన్నట్టుండి ఆకాశం నిండా కారుమేఘాలు క్రమ్ముకోసాగినవి. మందంగా వస్తున్నగాలి దురుసుగా వీవసాగింది. ఆగాలిలో వర్షాగమనం సూచనలు కన్పించ సాగినయ్.

నిర్జన సంచార పథాన ఒంటరిగా పయనిస్తున్న మురళి వర్షం వస్తుందని పసిగట్టి, శూన్యంలోకి తలఎత్తి చూశాడు. నల్లనిమేఘాలు నిండు చూలాలువలె నున్నవి. ఏ చెట్టుపటునో చేరుకోవాలనుకున్నాడు.

వర్షం బారినుండి తప్పుకొనుటకు మురళి చూపులు సరియైన తావుకై అణ్వేషణనారంభించినవి. ప్రయత్నం ప్రయత్నంగానే మిగిలిపోయింది.

అంతలోనే వర్షం దారిదోపిడి ముఠాకు మల్లె మురళిని చుటుముట్టింది.

తెలంగాణం ప్రౌఢ ముత్తయిదువ నొసటి కుంకుమ బొట్టులా, నిజాముననాబు హయాములోని రూపాయ బిళ్ళంత పెద్దపైసలా చినుకులు తారురోడ్డు మీద టపటప, పట-పట మంటూ పడసాగినవి.

మురళి కాళ్ళకు బుద్ధిచెప్పి మురళి వెర్రి చూపులకు ఆ ముగ్ధస్నిగ్ధమోములో సిగ్గుదొంతర్లు దోబూచులాడినవి. చెక్కిళ్ళు కెంపు లీనినవి.

వర్షం వర్షిస్తూంది.
నిశి విషమిస్తూంది.
శశి దర్శనమయ్యేట్లు లేదు.
విద్యుద్దీపాలు వెలిగినవి. ఎందుకో అవి కాంతి విహీనంగా వెలుగుతున్నవి.

కారు హారన్ చేసుకుంటూ దూసుకపోయింది.

రోడ్డు మీది చిన్న చిన్న పల్లములందు నిండిఉన్న నీరు ప్రక్కలకు చిర్రుమని చిమ్ముకుంది.

రోడు కిరుప్రక్కల వర్షపు నీరు ప్రవాహములై పారుతున్నది. మురళి నీటి ప్రవాహాన్ని తికిస్తున్నాడు. మనసు ఆ అమ్మాయి మీదికి ఎగబ్రాకుతుంది. ఆలోచనలు మధుర భావాలై ఆనందడోళికలో తేల్చేస్తున్నవి.

"అమ్మాయి ఎంత సొగసయిన సుకుమారి! తడిసిపోయిన వసనాలల్లో పడుచుదాని అవయవ సౌష్ఠవం-ఒంపులసొంపులు చూస్తున్నంతసేపు మత్తెక్కించసాగినవి. మురళికి విప్రనారాయణలో దేవదేవి పాత్రధారిణి భానుమతి గుర్తుకొచ్చినది. కాని ఇది నిజజీవితంలో తారసిల్లిన ప్రత్యక్ష నిదర్శనం. యీ సంఘటన ఏ సినిమాలోనైనా ఏ కథలోనైనా ఏ నవలలోనైనా అయితే నాయకీ నాయకుల మనసులు పరిచయాలు చేసుకోవడానికి శతవిధాల దోహదమిచ్చేది. మురళి ఎన్నోసార్లు ఏ అమ్మాయితోనైనా ఒంటరిగాఉండే అవకాశాలుపస్తే ఎంత బాగుండేది అనుకునేవాడు. తాను కూడా తన మిత్రులమల్లె కాదు. అంతకన్నా వేయిరెట్లు వాక్చమత్కృతిచూపి అమ్మాయిల నాకర్షించాలనుకున్నాడు. కాని ఆ అవకాశం అనుకోకుండా అప్రయత్నంగా ఆసన్నమైనపుడు ఛభోక్తులు విసరడమటుంచి నోరు కదిపి పేరు కూడా అడిగి తెలుసుకోలేని స్థితికి దిగజారిపోయినవాతని ధైర్యస్థయిర్యాలు.

మధ్యమధ్య మురళి ఉసూరుమంటూ వేడి నిట్టూర్పులు వదుల్తున్నాడు. మాటిమాటికి తడిసి నీరుగారుతున్న తల వెంట్రుకల్ని ముఖాన్ని చేరుమాలుతో తుడుచుకొని చెంబెడు నీళ్ళు పిండి పోస్తున్నాడు.

పాపమా అమ్మాయి హోరుమంటు విసిరే చల్లని గాలికి బోరుమంటు కురుస్తున్న కుండపోత వర్షానికి మరీ వణికి పోతుంది.

మురళి ఆవెనుగాలి వానకు తట్టుకో గలుగుతున్నాడు: అధాటికి ఆగలేక పోతుందా అమ్మాయి.

మురళిలో ఆ అమ్మాయిని గూర్చిన సంఘర్షన తిరిగి ఆరంభమైంది. ఎంతసేపని ప్రక్క-ప్రక్కగా నిల్చుండి మాటాడకుండా ఉండేది. తానే ముందుగా మాటాడించాలి. ఆడవాళ్ళకు సిగ్గేసింగారమంటారు. తామై తాము వారిలో నూటికి తొంబదితొమ్మిది మంది మగవాళ్ళను మాటల్లోకి దించరుగా. అంచేత తానే మాటాడించాలి. ఆ అమ్మాయిలో కూడ తనకు మల్లె ఆలోచనలు తలలెత్తడం లేదా? తనకు మల్లె తీయని ఊహలు అల్లుకొని మధురాను భూతి ననుభవించడం లేదా? ఎందుకనుభవించదు. ఆమెకూడాఒక మానవమాత్రయే. ఆమెకూడా తనను గురించి ఏమేమి ఆలోచిస్తుందో. పురుష జన్మ ఎత్తి ఒక స్త్రీతోఅందులోనవయవ్వనంతో ఏకాంతంగా ఇంతకాలం అడుగు దూరములో మసలుతూ మాటాడించడేమిటి? ఆడవారంటే ఇంత భయపడ్తాడేమిటి? ఈ ఇరవయ్యో శతాబ్దంలో ఉండదగ్గవాడు కాదు. వంద సంవత్సరాల క్రితం ఉండాల్సినవాడు. అని తనను చచ్చుదద్దమ్మక్రింద జమ కడుతుందేమో ననుకున్నాడు. నరనరాల్లో అణగారి యున్న తన ధైర్యస్థయిర్యాలను ఒక్కచోటికి కూడదీసి మనసు దిటవు చేసుకొని, కంఠం సరిచేసుకొని అమ్మాయివైపు తిరిగి ఆపాదమస్తకం తిలకించి సానుభూతి ననునయిస్తూ "బాగా వణికి పోతున్నట్లున్నారు." అన్నాడు.

"ఊను" అన్నట్లు తల ఊపింది.

వర్షం కుంభపోత పోస్తున్నది" అన్నాడు. మనసులో మననం చేసుకుంటున్న దొకటి పైకి ప్రశ్నిస్తున్నది. అంటున్నది మరొకటి. అమ్మాయి గ్రహించినట్లుంది. మురళి అవస్థ పైకి వస్తున్న నవ్వు నాపుకొని మౌనముగా ఉండిపోయింది. అందులో చలి తీవ్రంగా ఉండడము చేత రెండుచేతుల్తో భుజస్కంధాల నదిమి పట్టుకొని వణికి పోతున్న శరీరాన్ని అదుపులోనుంచ ప్రయత్నిస్తూ మాటాడలేక పోతోంది.

"ఒక్క టాక్సీయైనా రావడం లేదు." అనాలను కున్నాడు. చివరికి అనవలసిందే అన్నాడు, "ఒక్క రిక్షా కూడా రావడంలేదు."అని. ఆమె ఏమీ అనలేదు.

"ఇంతపెద్ద వర్షంలో రిక్షా వాళ్ళెలా వస్తారు." ఆమె ఇవ్వాల్సిన సమాధానం తానే చెప్పుకున్నాడు.

ఈసారి ఆమె నవ్వకుండా ఉండలేక పోయింది మురళి మాటల సరళికి.

అదిచూసి మురళి ఆమె తన మాటలకు నవ్వుకున్నదో, చలికి వణికి పోతున్న కంఠం ధ్వనించిందో ఎటూ తేల్చుకోలేక పోయాడు.

"ఐనా ఆవచ్చేరిక్షా ఖాలీ ఉండాలిగా" అన్నాడు.

"ఊను" అంది.

ఇంతవరకు ద్విపాత్రాభినయం చేస్తున్న మురళి ఆపంచమ స్వరానికి తన్మయుడయ్యాడు. మురళి మనసు ఆనందాశ్చర్యాలతో వికసించి పోయింది. ఒకసారి శూన్యంలోకి. మరోసారి అచిన్నదాని వైపు చూసి ఇంకా ఏమని మాటాడాలో తోచక పేరు తెలుసుకోవాలనుకున్నాడు. ఆవిడ నివాసమెక్కడో కనుక్కోవాలను కున్నాడు. అలా అడగడంవల్ల తననొక సానూన్య అల్లరి మూక క్రింద రోడ్డు రోమ్యోగా భావిస్తే ఇంకేమైనా ఉందా? ఛ!ఛ! మనసుకు మనసుతో సంబంధం కాని పేరూ ఊరుతో ఏమిటి సంబంధం? అనుకొని ఆ ప్రయత్నం మానుకున్నాడు.

విద్యుద్దీపాల ప్రగుడ్డి వెలుగులో వర్షం తగ్గినట్లు తోచింది. ఇకనైనా రిక్షాలు వస్తావేమోనని ఆ వైపు, ఈవైపు చూశాడు. అమ్మాయికి వణుకుడు తగ్గలేదు. గడ్డుప గట్టలాడసాగింది; పండ్లు టక-టక మనసాగాయి.

అంతలో ఓ రిక్షా గణగణమంటు గంట మోగిస్తూ వచ్చింది. మురళి భగవంతునికి లోలోన వేయి నమస్కారాలు చేసుకున్నాడు.

"ఏయ్ రిక్షా! వస్తావా?"

"ఎక్కడికి సార్?"

"గవర్నమెంట్ ఆస్పిటల్‌కు"

"ఆస్పిటల్ దగ్గిర ఎక్కడ దింపమంటారు?"

అంతలోనే ఆ అమ్మాయి గుర్తుకొచ్చింది మురళికి.

ఆ అమ్మాయి ఏదో భయం భయంగా దీనవదనయై మురళి వైపు చూస్తోంది. అయ్యో! ఇంత వరకు తాను ముఖావంగా ఉండక ముఖాముఖ మాటాడిపుంటే ఆ వచ్చిన రిక్షాను తనకొరకుమాటాడి పెట్టేవాడుకదా అనుకుంది. అతను వెళ్ళిపోతే తానక్కడ ఒంటరిగా చీకట్లో ఉండిపోవల్సిందేనా?" అని అనుకుంటుండగానే మురళి తన వైపు చూస్తూ, "మీ రెక్కడికి వెళ్లాలండీ?" అన్నాడు.

"ఆ వైపే"

"అస్పత్రిదాటి పోవాలా?"

"కాదు?"

"మరి?"

"చర్చివద్ద"

"ఐతే మీరు కూర్చోండి"అంటు ఆమెనుద్దేశించి రిక్షా చూపాడు. ఆమె వణుకుతూ వణుకుతూ వచ్చి రిక్షాలో కూర్చుంది ఓ ప్రక్కగా. మురళి గ్రహించలేక పోయాడు. రిక్షావాడు "కూర్చోరే మి?" అన్నట్లు మురళి వైపు చూశాడు.

"ఇక పోనియ్యవోయ్ రిక్షా" అన్నాడు.

రిక్షువాడు కాస్త తటపటాయిస్తూ రిక్షా కదలించ సిద్ధమయ్యాడు.

"మీరు కూడా వచ్చేయండి."

మురళి ముందు వెనక లాలోచించిసాగాడు.

"నే దారిలోనే దిగిపోతాను."

మురళి ఆమె ముఖం చూడసాగాడు.

"ఏమిటలా చూస్తారు? మళ్ళీ వర్షం రావచ్చు. మరో రిక్షా వస్తుందో లేదో. వచ్చినా ఎప్పుడు వస్తుందో."

మురళి రిక్షాఎక్కి ఓ ప్రక్కకు ఎంతఒదిగి కూర్చుందామన్న రెండు విభిన్న శరీరాలు స్పర్శించుకోకుండ ఉండలేకపోయాయి. మురళి శరీరం ఉడికిపోసాగింది.

రిక్షా వాయువేగంతో దూసుకపోతూంది.

అది మరపురాని సంఘటన, మధురస్మృతి; తీయని అనుభూతి.

మురళి ఆనాటి నుండి ఆ సరుయానికి అనుదినం ఆ భూరుహం దరికి చేరి కాసేపు అటు ప్రక్కన ఆ అమ్మాయిఉన్నట్లే భావించి అక్కడి నుండి చర్చివద్ద ఆ అమ్మాయి దిగిపోయినవైపు పోయి మళ్ళీ దర్శనభాగ్యం ఇస్తుందేమో నన్న ఆశతో తిరగసాగాడు. కాని ఆఅమ్మాయిఎన్నడూఅగుపించలేదు.

ఇలా రోజులు గడిచిపోతున్నాయి. ఆ చెట్టు దరిచేరడం-చర్చివద్ద కాసేపు నిలవడం. అమ్మాయి పోయినవైపు పదిసార్లు పోవడం రావడం. అదే ఆనందం-అయ్యింది. దినచర్యల్లో ముఖ్యాంశమయ్యింది.

వేసవి గడచిపోయింది.

వర్షాకాలంకూడా గడిచిపోతోంది.

ఈ నాటికి ఆ అమ్మాయి అగుపించలేదు.

చర్చి ప్రాంతంలో మురళి కనిపించినప్పుడల్లా రిక్షావాడు నవ్వుకునేవాడు. రిక్షావాడు మురళిని అర్థంచేసుకున్నాడు.

మురళికి తెలియనిది రిక్షావానికి తెలుసు.

"ఆ అమ్మాయిది ఈ ఊరు కాదని."

ఎలా తెలుసు?

అంటే ఆ రిక్షావాడే ఆ సంఘటన జరిగిన మూడవనాడు ఆ అమ్మాయిని (పెట్టెతోసహా) స్టేషన్‌కు తీసుకెళ్లాడు.

మురళికి విషయం తెలియదు, తెలియకూడదు, ఊహా లోకంలో ఉన్న ఆనందం అనుభవంలో లేకపోవచ్చు!

మురళికి ఆ మధుర స్మృతి చిరస్మరణీయమైనా ఆ సంఘటన మాత్రం "వేసవిలో వర్షం" అన్న యదార్థాన్ని సాటింది.

---

శ్రీ బి. ఆగరాజు

---

# "ధైర్య సాహసాలు"

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ!

తమ్ముళ్లు, చెల్లాయిలు కొందరు ఎంత పిరికివాళ్ళయినా-వీరోచితమైన కథలు, ధైర్య సాహస గాథలు చదువుతూ వుంటారు. గ్రంథాలయాలకు వెళ్ళి "అరేబియన్ నైట్స్" కథలు ఎక్కడున్నాయా యని వెదుకుతూ వుంటారు.

మరీచిన్న పిల్లలయితే. ఇంట్లో అస్తమానమూ కథలు చెప్పమని పెద్దవాళ్ళ ప్రాణాలు తీస్తుంటారు. ఇలాంటివారికి రాజుల కథలు, సప్తసముద్రాల చాటున వుండే రాక్షసుల కథలు కావాలని గొడవ పెడుతూ వుంటారు.

ఇంతకీ కేవలం కథలు చదువుతూ, ఇంట్లో ప్రగల్భాలు మాట్లాడటం వలన ప్రయోజనం ఏమిటి?

అనుకోకుండా, ఇంట్లోకి ఒక పాము జొరబడుతుంది. సమయానికి పెద్దవాళ్ళెవరూ వుండరు. అలాంటి సమయాల్లో ధైర్య సాహసాలు ఎంతో పనికి వస్తాయి.

ఈ ధైర్య సాహసాలు వుండటం చాలా అవసరమే. కాని వాటికి కొన్ని సరిహద్దులున్నాయి. ఉచితమూ, అనుచితమూ వున్నాయి. ఏయే సందర్భాలలో ధైర్య సాహసాలు వుపయోగించాలో, ఎక్కడెక్కడ వాటి అవశ్యకత వున్నదో తెలిసికోవటం అవసరం. ఉదాహరణకు ఒక క్లాసులో బాగా ధైర్యం వున్నవాడు వుంటాడు. "ధైర్యం వున్నదిగదా" అని నోరులేని చిన్న పిల్లలమీద చీటికీ మాటికీ చెయ్యి చేసికొంటే చాలా అనర్థాలకు దారి తీస్తుంది.

ఈనాడు మనదేశం అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్నది. వీరులైన మన జవాన్లు సరిహద్దులలో తీవ్రంగా పోరాడుతున్నారు. మళ్ళీ చైనాదాడి జరుపుతున్నట్లు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ధైర్యవంతులైన యువకుల ఆవశ్యకత వేరే చెప్పాలా?

బాలలంతా, ఎంతధైర్యవంతులయినా, యీక్షణానే యుద్ధరంగానికివెళ్ళి తుపాకిచేత పట్టుకోలేరు. కాని, యీనాటి బాలలే రేపటి పౌరులు. ఏక్షణంలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు శత్రుసేనలు పొంచి వుంటుంటాయి నేటి బాలలే పెద్దవారయ్యాక కూడా, దురదృష్టవశాత్తు, మన దేశానికి ఇబ్బందులు కలుగవచ్చును. అందువల్ల నేటినుంచీ సిద్ధంగా వుంటూ, వీరోచిత పోరాటాల్లో పాల్గొన గలిగే పౌరులుగా తయారు కావటం అవసరం, అందువల్ల మీకూ, మనఇంటికి, మన దేశానికి ఎంతో లాభం కలుగుతుంది.

—అన్నయ్య

వసంతకుసుమాకరము
అతిమూత్రముమధుమేహమునివారించిమంచి
బలమునిచ్చును
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టి నరములపటుత్వము బలము
సంతోషము కలిగించును.
సర్వర్తుక్రవ్యాదరసము
అగ్నిమాంద్యము అజీర్తి పోగొట్టును.
శ్రేయమైన ఆయుర్వేద దేషధములు లభించును
శ్రీ భుజంగరాజైవ్యశాల
పాలకొల్లు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.



నేటి రాత్రి నేటి రాత్రి
నారాయణ్ కంపెని, ప్రొడక్షన్స్: దేవత
తా: వైజయంతిమాల, అంజలి, సౌమినీగణేశ్, కృష్ణకుమారి, బివిన్ గుప్త, ఆగ.
దర్శకత్వం: పట్టన్న. సంగీతం: సి. రామ్‌చంద్ర.
మనోహర్- సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥



10 వ సంయుక్త వారం!






రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30



14 వ సంయుక్త వారం!
కౌసల్య ప్రొడక్షన్స్:
మంచి రోజులు వస్తాయి
సెలెక్టు విజయలక్ష్మి అమర్
బోలారం అమీర్‌పేట చిల్కలగూడ
ఆటలు: 2-30, 6-00, 9-30.
2వ వారం ప్రభాత్ - నిజామాబాద్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.



నేటి రాత్రి నేటి రాత్రి
ఘటాల్లో కిపడ్డామకున్నా పాములు నిస్సహాయుల్ని కాపాడ్తాయి.... కాని కొందరు చూపుల్లో, భావాల్లో, చర్యల్లో విషమయులే తప్ప వేసుకారు....అందుకే పాముల్లో దైవత్వం, అటువంటి వారిలో రాక్షసత్వమూ.....
అలంకార్ చిత్రా (హైదరాబాద్) సమర్పించు:
నాగదేవత (తెలుగు)

దర్శకత్వం: కాంతిలాల్ బాబ్రి. సంగీత: కోదండపాణి.
తా: అంజలిదేవి, మహిపాల్, శ్రీలత, వి. ఎమ్. వ్యాస్, నిరంజన్ శర్మ.
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30.
—ఉషా ఫిల్మ్స్ విడుదల.


# నాటకరంగ పునరుద్ధరణకు కృషి

(మూడవ పేజీ తరువాయి)

ప్రసిద్ధ ఇంగ్లీషు నాటకములను తెలుగులో ప్రదర్శింపచేసి ది. సినీనటులు శ్రీ నాగేశ్వరరావు, అంజలిమున్నగు ప్రతిభావంతులు పరిషత్తుకు చెందిన వారే.

ఒక్కసురభి కంపెనీలోతప్ప 50 సంవత్సరములకు పూర్వము స్త్రీ పాత్రలు పురుషులే ధరించేవారని శ్రీ అప్పారావు తెలియచేశారు. ఇంగ్లీషు థియేటర్ తర్వాత భారతదేశ థియేటరే ప్రపంచములో ఉన్నతస్థానమలంకరించియుండగా, నాటక రంగంలో తెలుగుదేశంలోనే ప్రాచీన సాంప్రదాయం సాధింపబడినదని శ్రీ మంత్రి అభిప్రాయపడ్డారు.

సహజ దృశ్యము, పరిమితరంగుల వినియోగము, దుస్తుల ధారణ ఆధునిక రంగస్థల పోకడలని శ్రీ అప్పారావుపేర్కొంటూ ఓపెన్ ఎయిర్ థియేటర్లను యెక్కువగా రాష్ట్రములో వ్యాప్తం చేయాలనికోరారు. మాస్కో నేషనల్ థియేటరులో 10,000 ప్రేక్షకులు కూర్చొనుటకు సౌకర్యమున్నదని తెలిపారు.

ప్రజలలో అంతర్గతమైయున్న ఆధ్యాత్మిక వ్యక్తిత్వమే పౌరాణిక నాటకములవైపు ప్రజల మొగ్గును చూపుచున్నదని వక్కాణించారు.

## తెలంగాణాలో నాటక సంఘం కృషి ప్రశంస

తెలంగాణాలో నాట్య సంఘము చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. రవీంద్రభారతి, థియేటర్ క్లబ్‌ను స్థాపించి, ఉత్తమ నాటకములపట్ల ప్రజలనురక్తుల కావించి, కళాకారులందరు నాటకకళఅంతర్జాతీయస్థాయి నందుకొనుటకు తగు కృషి చేయాలని అర్థించారు. డాక్టర్ వి. చంద్రశేఖర "అభినయ" కళకు నాలుగు శతాబ్దాల పాటుదక్షిణభారతదేశంలో చేయుచున్న సేవను ప్రత్యేకముగా శ్రీ యం ఎస్. అప్పారావు ప్రశంసించారు.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషులో స్టడీస్ డైరెక్టరు శ్రీ బేకన్ "అమెచ్యూర్ డ్రమాటిక్స్" పై మాట్లాడుతూ ప్రేక్షకుల మానసిక, సాంఘిక వాతావరణముల కనుగుణ్యమైన ప్రదర్శన యెన్నిక అవసరమనియు ప్రొడ్యూసర్ క్రమశిక్షణకు యాక్టర్లులోను కావలెననియు హితవొసంగారు. సమావేశమునకు అధ్యక్షతవహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు శ్రీ డి యస్. రెడ్డి సంఘం ఆశయములను అభినందిస్తూ, నాటకకళా ద్వారా విద్యార్థులలో ఉన్నత సంస్కారము కలిగింప వచ్చునని అభిప్రాయంవ్యక్తీకరించారు.

"ప్లే ప్రొడక్షన్" అను శీర్షికపై రాష్ట్ర నేషనల్ టేపన్ ఆఫ్ టెక్స్ బుక్సు స్పెషల్ ఆఫీసర్ డా॥ పి. యస్. ఆర్. అప్పారావు తన ప్రసంగంలో పాఠ్య పుస్తకాలలో నాటక కళాంశములను చేర్చవలెనన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు రీడరు డా॥ దివాకర్ల వేంకటావధాని, నటకులు సత్సాంప్రదాయములను పరిరక్షించాలని హితోపదేశము చేశారు.



## హైదరాబాద్-ఎ

సెప్టెంబరు 21 సోమవారం
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆంధ్రా, 6-45 భక్తి రంజని: దేవస్తుతి శ్లోకావళి 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 పాకాల సావిత్రీదేవి 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు: బృందగానం 8-30 డి. ఆర్. పార్వతీకర్: దత్తాత్రేయ వీణ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 డి. ఆర్. పార్వతీకర్: దత్తాత్రేయ వీణ 1-30 లలిత సంగీతం ఎమ్. ఎస్. రామారావు, పి. కాంతకుమారి, పి. సుశీల 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 విజయవాడ కదంబ కార్యక్రమము 7-00 తె-వా, 7-15 ఖ్వాజీగీత్ 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 చండ చాతుక్య నాటిక (మద్రాసు నుండి రిలే), 1-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

## కడప

262.1 మీ (1190 కిలోసై)
(హైదరాబాదు మాత్రమే)

42 02 మీ (7140 కిలోసై)

మ॥ 2-00 వాతావరణ సూచన, పాకాల సావిత్రీదేవి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరి విజయవాడనుండి రిలే), 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 విజయవాడనుండి, 9-15 భారత్-చైనా భూతం 9-25 వి రామ సంగీతం, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాదు నుండి రిలే, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం కదంబ కార్యక్రమము. 7-30 కె. రాజామణి తత్త్వమెరుగ-గరుడధ్వని (రూపకం) హనుగిరితనమే ఉదయరవి చంద్రిక (ఆది) 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, (హైదరాబాదు నుండి రిలే). 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, ఫిల్మ్ సంగీతం, ప్రస్తుత విశేషము మన కర్తవ్యం 1-00 రాజామణి పరమపురుష-వసంత (ఆది) ఇకనన్ను-భైరవి ఆది) 1-30 భారతదేశం: భైరవి నా భూతము 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకార్యక్రమము, అభాగ్యజీవులు కథానిక రచన: ఎమ్. శేషారావు 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వాసా కృష్ణమూర్తి: వీణ, యెల్లా వెంకటేశ్వరరావు: మృదంగం త్యాగరాజ-గౌళ (దీక్షితర్) నీకేల-సరసాంగి (అంపె) వల్లీనాయక-పణ్ముఖప్రియ (ఆది) ముత్తయ్య భాగవతర్ అలకలల్లాడ-మధ్యమావతి (రూపకం) త్యాగరాజు ఇది సమయమురా-ధాయా నాట (త్యాగరాజు) 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 వాసా కృష్ణమూర్తి: వీణ 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనా భూతము, 9-25 వాద్య బృందం 9-30 చండి చాతుక్య నాటిక [మద్రాసునుండి రిలే] 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

## నీలకంఠ కళానికేతనం ఆధ్వర్యాన గాంధీ జయంతి ఉత్సవాలు

హైదరాబాద్, సెప్టెం 21

అలియాబాదులోని నీలకంఠ కళానికేతనము కార్యాలయములో ఈనెల 18వతేదీ సాయంత్రము జరిగిన కార్యవర్గ సమావేశానికి కార్యవర్గసభ్యులు, ఆహూతులు హాజరైనారు. కళానికేతనము అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఎ పుల్లారెడ్డి కళానికేతనము ఆశయాలను ఇంతవరకు నిర్వహిస్తూ వచ్చిన కార్యక్రమాలను వివరిస్తూ అక్టోబరు 2న కళానికేతనము 7వ వార్షికోత్సవముతోపాటు పూజ్య బాపూజీ జయంత్యుత్సవాలు వైభవోపేతముగా జరుపడానికి వివిధ ఉపసంఘాలద్వారా ఇంతవరకు సాధించిన కార్యక్రమాలను సమావేశములో వివరించారు.

బస్తీ పెద్దలు ఉత్సవాలు వైభవోపేతంగా జరగడానికి తమ సహాయ సహకారాలను అందజేయగలమని వాగ్దానం చేశారు. ఈ కళానికేతనము కార్యక్రమాలు విజయవంతం కావడానికి శ్రీ రెడ్డి కిష్టారెడ్డి 101 రూ. సమర్పించారు.

1968 సంవత్సరానికి మేయరు, డిప్యూటీ మేయర్లుగా ఎన్నికైన శ్రీ బనారసిలాల్ గుప్త, శ్రీ కొండల్ రెడ్డి గార్లను గాంధీజయంతినాడే సన్మానించడానికి సమావేశం తీర్మానించింది.

శ్రీ డి. దేవదాస్ కృతజ్ఞతాభివందనములతో సమావేశం ముగిసినది.

## సూర్యకిరణాల శక్తి

మాస్కో, సెప్టెం 21

భూమికీ- సూర్యునికీ మధ్య ఎంతో దూరమున్నప్పటికీ సూర్య కిరణాల శక్తి సరిగిపోదు. అవి అనేక లక్షల మైళ్ల ప్రయాణంచేసి భూమిని చేరుకుంటాయి.

కాని అవి భూమికి సమీపంలో మాత్రమే వాతావరణంలో కొంత ప్రతిఘటన నెదుర్కొని కొంతశక్తిని పోగొట్టుకుంటాయి. రోదసి శూన్యం కాబట్టి సూర్య కాంతి కిరణాలను ఎదుర్కొనగలిగేదేమీ లేదు.

భూమి వాతావరణం అల్ట్రా వైలట్ కిరణాలను నిరోధిస్తుంది. కాబట్టి యీ కిరణాలలో అధికభాగం భూమిని చేరుకోవు. అది మనకు శ్రేయోదాయకమే.

ఎదురుంటే అల్ట్రావైలట్ కిరణాలు భూమిని చేరుకుంటే వెంటనే జీవరాసి మలమలమాడి నాశన మవుతుంది.

ఈ కిరణాలు సూర్యగోళమధ్యలో బయలుదేరేటప్పుడు కూడా తీవ్రప్రతిఘటన నెదుర్కొంటాయి; అనేక మార్పులు పొందుతాయి.

కిరణం సూర్య గోళం మధ్యలో బయలుదేరి అనేక మార్పులు పొంది సూర్యగోళోపరితలాన్ని చేరుకునేటుకు కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అక్కడినుండి భూమికి 8 నిముషాలలో వస్తుంది.

## సదాశివపేట ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవము

సదాశివపేట, సెప్టెం 21

సదాశివపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవము సెప్టెంబరు 16వ తేదీన అతివైభవముగ జరుపబడినది. ఈ ఉత్సవములో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయుల యొక్క పాత్రలను చక్కగా నిర్వహించిరి. విద్యార్థుల సంఘ ఉపాధ్యక్షులయిన కె. విశ్వనాథము ప్రధాన ఉపాధ్యాయుడుగా సక్రమముగానిర్వహించెను. పురప్రముఖులు మరియు అధికారులు ఆరోజున పాఠశాలను సందర్శించి శ్లాఘించిరి.

# పతనమవుతున్న నియంతను రక్షించే ప్రయత్నం

మాస్కో, సెప్టెం 21

దక్షిణ వియత్‌నామ్‌లో నగోదిన్ దీమ్ ప్రభుత్వం ఈ నాడు యిదివరకెన్నడు లేనంత తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటూంది. గడచిన రెండు సంవత్సరాలలో దీమ్ ప్రభుత్వం తన యజమానుల ఆజ్ఞలను శిరసావహించి వారికి సేవచేస్తూవచ్చింది.

వాషింగ్‌టన్ ఆజ్ఞానుసారం దక్షిణ వియత్‌నామీస్ నియంత తన ప్రజలపై దారుణయుద్ధాన్ని ప్రారంభించి దేశాన్ని ఒక పెద్ద బందిఖానాగా మార్చివేశాడు. ప్రజా ప్రతిఘటనను విచ్ఛిన్నంచేయడానికి దమననీతి కొనసాగిచాడు.

మూడేళ్ళక్రితం ప్రభుత్వ సైన్యములో కొందరు ఆఫీసర్లూ సైనికులూ అసంతృప్తితో నగోదిన్‌దీమ్ భవనాన్ని ముట్టడించారు. గడచిన ఏడాది దీమ్ ఇంటిమీద బాంబులుకూడా పడ్డాయి. అయినప్పటికీ అమెరికన్ మిత్రుల ఆయుధాలూ, డాలర్ల మద్దతుతో దీమ్ సింహాసనం కూలిపోకుండా నిలబడింది.

తనకు గట్టిరక్షణ ఉన్నదనే ధైర్యముతో నగోదిన్‌దీమ్ మరింతగా ప్రజలను హింసించడం మొదలుపెట్టేడు. బౌద్ధులమీద, విద్యార్థులమీద దౌర్జన్యాలు సాగించాడు. దక్షిణ వియత్‌నామ్ నగరాలలో మళ్ళీ రక్తపాతం కొనసాగింది.

తక్షణచర్యను తీసుకొనకపోయినట్లయితే దక్షిణ వియత్‌నామ్‌లో అమెరికాప్రతిష్ఠ దీమ్‌తోపాటు మంటగలిసిపోతుందని అమెరికన్ ప్రభుత్వాధికారులు వాదించడం మొదలుపెట్టేరు.

కొత్త అమెరికన్ రాయబారి కేబట్ లాడ్జు, వ్యవహారం సర్దుబాటు చెయ్యడానికి హడావుడిగా సైగాన్‌కు వెళ్ళేడు. నగోదిన్‌దీమ్‌అవినీతి చర్యలకు అమెరికన్ అధికారులూ, ప్రత్రికలు చిరాకును వెల్లడించాయి.

బౌద్ధులపై "అనివేరంగా" దౌర్జన్యాలు సాగి చిరకుడీమ్ ప్రభుత్వాన్ని చీవాట్లు పెట్టేక అధ్యక్షుడు కెన్నడీ, గడచిన రెండు మాసాలలో దీమ్ ప్రభుత్వానికి ప్రజలతో సంబంధ తెగిపోయిందని ఒప్పుకున్నారు.

అయినప్పటికీ తాము నగోదిన్ దీమ్‌కు హామీయం చేస్తామన్నారు. దక్షిణ వియత్‌నామ్ విధానంలోనూ, బహుశా ఉద్యోగులలో కొన్నిమార్పులురావలసి వుంటుందని ఆయనన్నారు.

ఈ ప్రకటన తనకవమానకరమైనదని దీమ్ అగ్రహాన్ని వెల్లడించాడు. అమెరికా మీద దీమ్‌కు కోపం రావడానికీ, అమెరికాపట్ల ఆయన నిర్లక్ష్యానికీ కారణం మనం గ్రహించవచ్చును.

అతనికొక కొత్త పోషకుడు దొరికాడు. దక్షిణ వియత్‌నామ్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో తోడ్పడతానని ఫ్రాంచి ప్రభుత్వం ముందుకు వచ్చింది.

"బయటినుండి వచ్చే ప్రభావాన్ని తొలగించి దేశాన్ని సమైక్యం చేయడంలో వియత్‌నామ్ ప్రజలకు సహాయము" చెయ్యడానికి తాను సిద్ధంగా వున్నానని యిటీవలడీగాల్ ఒక ప్రకటన చేశాడు. నగోదిన్‌దీమ్ మునిగిపోతున్నవాడు గడ్డిపోచను పట్టుకున్నట్టుగా యీ సూచనను ఆధారముగా చేసుకుటున్నాడు. దక్షిణ యవిత్‌నామ్‌లో అమెరికన్ పలుకుబడిని తొలగించడమే ఫ్రాన్స్ చేసిన సూచన ఉద్దేశమని "న్యూయార్క్ టైమ్స్" స్పష్టముగా వ్రాసింది.

ఏది ఏమైనా ఒక విషయం మాత్రం స్పష్టం. వియత్‌నామ్ ప్రజలు, అనాహ్వానిత అతిథుల సహాయం లేకుండానే తమ దేశభవిష్యత్తును తామేనిర్ణయించుకుంటారు.


20 వ వారం!
దుర్గం చిత్రం
వారు పిల్లలు (మా॥)
భరోసా

తా: గుడుదత్, ఆషామారిక్, మహమూద్, సుజాతలోలె, ఒంపకాష్.
దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.
రాయల్-హైదరాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.



నేడే చూడండి!
రీగల్-హైదరాబాద్
ఇదివరకు
పతిగారవము సినిమా
—: తెలుగు :—
తా: ఎస్. వి. రంగారావు, సంధ్య, పద్మకారు జానకి, చలం, మాదిని మొ॥
ఆటలు: 3-00, 6-30, 9-30
—ఉదయశ్రీ రిలీజ్.


# సైన్యానికి శరీర వ్యాయామబోధకులు

న్యూఢిల్లీ, సెప్టెం 21

యుద్ధం చేయగలగాలంటే సైనికునకు పూర్తి శరీర దార్ఢ్యం వుండాలి. అందువల్లనే సైన్యంలో శిక్షణ కార్యక్రమంలో శరీర వ్యాయామానికిఅధిక ప్రాముఖ్య మివ్వబడుతుంది. శిక్షణ పొందిన బోధకులు, కొత్తగా సైన్యములో ప్రవేశించిన రిక్రూట్‌కు శరీర వ్యాయామ శిక్షణను, అటు తర్వాత సైనికునకు సమర శిక్షణను యిస్తారు.

శరీర వ్యాయామం మూలముగా శరీర సామర్థ్యం పెరుగుతుంది. సమర శిక్షణవలన సైనికునిలో సహనం, చురుకుతనం, ధైర్యం, సమయస్ఫూర్తి, పట్టుదల, స్థైర్యత మొదలైన దొడ్డ గుణాలు అభివృద్ధి చెందుతాయి.

ఇందుకు అవసరమైన బోధకులకు పూనాలోని శరీర వ్యాయామ సైనిక పాఠశాలల్లోను, సేనకు సంబంధించిన కమాండర్ల ప్రధాన కార్యాలయాల వద్దనున్న ఆరంభపు పాఠశాలల్లోను శిక్షణ యిస్తారు. పూనాలోని పాఠశాలలో అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్లకోర్సుకు గాను శిక్షణ పొందేందుకు తగిన అభ్యర్థులను ఈ ఆరంభపు పాఠశాలలు ఎన్నిక చేస్తాయి.

ఒక్కొక్కటి ఆరువారాల చొప్పున నాలుగు కోర్సులు ఈ ఆరంభపు పాఠశాలల్లో నిర్వహించబడుతున్నాయి.

పాఠ్యప్రణాళిక శాస్త్రీయ పద్ధతిన యేర్పాటు చేయబడింది. వివిధ విన్యాసాలు దీనిలో చేరివున్నాయి. వేర్వేరు ఆటలకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలు గూడా శిక్షణార్థులకు బోధించబడుతాయి. సిద్ధాంతాల విషయంలో పరీక్షకు తోడు భవిష్యత్తులో బోధకులుగా పనిచేసే వీరి శరీర సామర్థ్యం, వ్యక్తిగతనాయకత్వం పరీక్షలో గూడా ఉత్తీర్ణులు కావాలి.

## భువనగిరి హైయర్ స్కూలు విద్యార్థి ఎన్నికలు

(మా. వి)

భువనగిరి, సెప్టెం 21

భువనగిరి హైయర్ సెకండరీ స్కూల్ విద్యార్థి సంఘ సభ్యులు స్కూల్ ఆవతరణలో సమావేశమై, నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీయుతులు వి. లక్ష్మయ్య, కార్యదర్శి పి. నర్సయ్య, జనరల్ క్యాప్టెన్ కె. వెంటయ్య సాహిత్య కార్యదర్శి ఎస్. విద్యాసాగర్, సాంస్కృతిక కార్యదర్శి ఎ. కృష్ణమూర్తి.

## నేపాల్ అధికారులతో భారత ప్రతినిధివర్గం చర్చలు జయప్రదం

ఖట్మండు, సెప్టెం 21

భారత వాణిజ్య ప్రతినిధివర్గం నేపాల్ పారిశ్రామిక వేత్తలతో, బ్యాంకర్లతో, ప్రభుత్వ అధికారులతో విజయవంతమైన చర్చలు జరిపిందని అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు.

ఈ పర్యటన అత్యంత సంతృప్తికరమైనదనీ, ఉభయదేశాల అవసరాలను అవగాహన చేసుకోవడానికి అవకాశం లభించిందని ఆయన తెల్పారు.

## చైనా ప్రతిపాదనకు పాక్ సమర్థన

ప్రపంచ నాయకుల సమావేశం

కరాచి, సెప్టెంబర్ 21

అణ్వాయుధాలసంపూర్ణనిషేధంపై చర్చించేందుకు ప్రపంచ అధినేతల సమావేశాన్ని యేర్పాటు చేయాలన్న చైనా ప్రతిపాదనపట్ల పాకిస్తాన్ హర్షాన్ని వెలిబుచ్చింది.

ఒకవేళ ఈ ప్రపంచ నాయకుల సమావేశం తమ ప్రయత్నంలో విఫలమైతే, ఈ సమస్యను చర్చించడానికి, శిఖరాగ్ర సభకు ఏర్పాట్లు చేయడానికి గాను ఆసియా ఆఫ్రికా దేశాల ద్వితీయ సమావేశాన్ని త్వరలో ఏర్పాటుచేయాలని పాకిస్తాన్ అభిలషిస్తున్నదని తెలుస్తున్నది.


ప్రకటన
వాక్లయింట్, హైదర్‌గూడ ఇటి నెం. 3-6-130/ఎ., నివాసి అయిన శ్రీ కె. రామకృష్ణ చౌదరి మరియు వారి స్నేహితులు కలసి, విజయవాడ వాస్తవ్యుడు శ్రీ పి. జగ్గారావు మరియు హైదరాబాద్ జిల్లా, వెస్టు హైదరాబాద్ తాలూకా, కాలానగర్ నివాసులు స్వర్గీయ పులి రామలింగం, పులి రాజలింగం, పులి రామకృష్ణయ్య మరియు పులి భాగ్యమ్మ భర్త శ్రీ భద్రయ్యగార్ల నుండి కాలానగర్‌లోని సర్వే నం. 16 క్రింద గల 15 ఎకరముల భూమిని కొనుటకు నిశ్చయించుకొనియున్నారు. పైన పేర్కొనబడిన ఆస్థికి ఎవరికయిన ఏ విధమైన హక్కులు అభ్యంతరములు మరియు ఆస్థి అమ్మకం విషయంలో యెట్టి ఆటంకములు వచ్చినా ఆస్థి వాటిని నేటినుండి వారం రోజులలోపు తమకు తగిన రుజువు చేయవలసి అంతే జేయవలెను. గడువు తరువాత వచ్చే అభ్యంతరములు చెల్లవు.
5-8-351, చిరాగ్‌అలీ లేన్ హైద్రాబాద్- 1. (సం) కొప్పరపు సూర్యనారాయణ అడ్వకేట్
(SABA)



4 వ సంయుక్త వారం!
సాగర్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-30, 9-45.






—శాంక్షన్ పిక్చర్స్ విడుదల.



4 వ సంయుక్త వారం!
రోజూ వేలాది ప్రేక్షకులు చూస్తున్నారు. ఇంకా లక్షలాది ప్రేక్షకులు చూచుటకై ఎదురు చూస్తున్నారు.
సుభాష్ దేశాయ్ సమర్పించు: * బ్లఫ్ మాస్టర్ *
★ షమ్మీకపూర్, సైరాబాను, లలితాపవార్, నిరంజన్ శర్మ, మోహన్ ఛోటి, రషీద్ ఖాన్, టున్‌టున్, ప్రాణ్.
దర్శకత్వం: మన్‌మోహన్ దేశాయ్. సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ. పాటలు: రాజేంద్రకృష్ణ.
అశోక్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
మరియు రీగల్ టాకీస్ - బోరబండ.
—రమేష్ ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి

(1) దిల్ హిథోహై కసోగ మానేంగె దునియా మే హమ్ రాహో దిల్ హి తో హై,
(2) లాగాచునరీ మే దాగ్ చుపుగ్ కైసె,
(3) తుమారి మస్ట్ నజర్ కర్ ఇధర్ నహీ జోతి,
(4) రాత్‌కి బాత్ హై సైఫిల్ మే కహీ యేన కహీ

రావల్ ఫిలిమ్స్:

# దిల్ హి తో హై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, వజీరొహుసేన్, సబితా ఛటర్జీ, లీలా చిట్నీస్, జాబులు, పద్మిని ప్రియదర్శిని, ఆగ.

దర్శకత్వం:
వి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

**జమ్‌ఖుడ్** హైదరాబాద్ — **నటరాజ్** సికింద్రాబాద్

నేడు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30.

ఆటల వేళలలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

# మహబూబునగరం తాలూకాలో భూదాన భూములపంపిణీ

## లేఖావళి

## మహబూబ్‌నగర్ జిల్లా పి.డబ్ల్యు.డి. అధికారుల నిర్లక్ష్య వైఖరి

(గోలకొండ పత్రిక విలేఖరి)

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 21

ఆర్యా!

మహబూబ్‌నగరము జిల్లా నుండి వయా కొత్తకోటపోవు వనపర్తి,కొల్లాపురము పి. డబ్ల్యు. డి. రోడ్డు చాలా అధ్వాన్నముగా యున్నది. ఈరోడ్డుపై యున్న డైవర్షన్‌లు కూడ సరియైన మార్గములో లేవు. అక్కడక్కడ యుండే పిల్లకాలువలు, వాగుల రహదారులుకూడ ఏమాత్రము బాగులేనందున బండ్లు, మోటార్లు నడుచుట కడు దుష్కరముగా యున్నది.

ఇందువలన ఆర్.టి.సి. అధికారులు ఇట్టి రోడ్డు పరిస్థితిని గమనించి ఆ రోడ్డుపై నడిచే రాపోను పది బస్సులను కనీసము రెండు మాసముల పైగా నుండి ఆపివేసినారు. ఆర్. టి. సి. బస్సులు ఈ రోడ్డుపై నడిచెదివి ఆగిపోవడమువల్ల ప్రభుత్వానికి చాలా నష్టమగుచున్నది; ఇంతేకాకుండా ప్రయాణికులు అనేక యిబ్బందులకు గురిఅవుతున్నారు. ఈ రోడ్డుపైవనిచేసే ప్రభుత్వోద్యోగులు తమ బాధ్యతను గుర్తించక సరియైన మార్గంలో పని చేయనందుకు ఈలాంటి స్థితి ఈరోడ్డుకు కలిగినదని ప్రజలుఅనుకొనుచున్నారు. జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు ఈ రోడ్డు బాగుచేయుటకు సత్వర చర్యలు తీసుకొంటూ ప్రయాణికుల యిబ్బందులను సత్వరమే తొలగించాలని విజ్ఞప్తి.

ఇట్లు
టి. కిషన్‌సింగ్
(జిల్లా కాంగ్రెస్ కమిటి డెలిగేట్, మహబూబ్‌నగరం జిల్లా.)

## భూదాన యజ్ఞ సమితి కన్వీనర్ పరిశీలన

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 21

సెప్టెంబరు 14 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు మహబూబ్ నగరం తాలూకాలో గల భూదాన భూముల పంపిణీకార్యక్రమము జరుపబడినది. 14వ తేదీన తహసీల్ కార్యాలయములో భూదాన భూములు గల ఆ యా గ్రామాల పటారీల సమావేశము తహసీల్‌దార్ శ్రీ వెంకట రామారావు అధ్యక్షతలో జరిగినది. ఆంధ్రప్రదేశ్ భూదాన యజ్ఞ సమితి కన్వీనర్ శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, జిల్లాభూదాన యజ్ఞ సమితి నిర్వాహకులు యల్. శ్రీనివాసరావు, శ్రీ బి. రంగయ్య ఈ సమావేశమునకు హాజరయినారు. భూదానోద్యమ ప్రగతినిగూర్చి దాని పరిణామాలను పట్వారీలకు తెలుపబడినది ఈ దిగువ సుదహరింపబడిన ప్రకారము ఆయాగ్రామాలలో భూదానభూముల పంపిణీ జరిగినది.

నవాపేటలో 42 ఎకరాలు 13 కుటుంబాలకు; రుచ్చారంలో 8 ఎకరాలు 2 కుటుంబాలకు; కుచ్చరకల్లులో 80 ఎకరాలు 25 కుటుంబాలకు; గొల్లపల్లిలో 80 యెకరాలు 25 కుటుంబాలకు; మాచారంలో 17 యెకరాలు 4 కుటుంబాలకు; రాజాపురంలో 11 యెకరాలు 4 కుటుంబాలకు; వన్నదాడిలో 32 యెకరాలు 8 కుటుంబాలకు.

పైగ్రామాలకు మహబూబ్‌నగరం తహసీల్‌దారు శ్రీ రామారావు భూదానోద్యమ సేవకులు కలసి పర్యటించి పంపిణీ గావించారు. మిగతా 27 గ్రామాలలో పట్వారీలు శ్రద్ధ తీసుకొని పంపిణీ గావించినట్లు తెలిసినది.

మొత్తము తాలూకాలో 518 ఎకరముల భూమి 33 గ్రామాలలో ఆయా బీదకుటుంబాలకు పంపకము గావించబడినది. ఈ పంపిణీకార్యక్రమములో శ్రీ రామారావు తహసీల్‌దారు శ్రద్ధ చూపారు.

## విద్యుచ్ఛక్తిసరఫరాల అవకతవకలు: రయితుల ఇక్కట్లు

మహబూబ్‌నగరం జిల్లా కేంద్రము నుండి ఆయా తాలూకాలకు గ్రామాలకు సరఫరా చేయబడుచున్న విద్యుచ్ఛక్తి సరఫరా మధ్యమధ్య ఆగి పోవటము వల్ల ప్రజలకు చెంతో ఇబ్బంది కలుగుచున్నది. గ్రామాలలో కొందరు రైతులు విద్యుచ్ఛక్తి ఇంజన్‌లద్వారా పొలాలకు నీటిసరఫరా గావించుకొనుచున్నారు. కరెంటు ఒక్కొక్కసారి ఆగిపోవటమువల్ల నీటి సప్లైతగ్గి పొలాలకు నష్టమగుచున్నదని తెలుస్తున్నది. రెండు రోజులవరకు ఒక్కొక్కసారిఈ కరెంటురాక యిబ్బందిపడుచున్నారు.

కల్వకుర్తి తాలూకా ఆమనగల్ దాని పరిసరాల గ్రామాలలో ఈసంఘటనలుచాలవరకుజరుగుచున్నట్లురైతుల వల్ల తెలిసినది. రాత్రులందు మహబూబునగర పట్టణములోకూడా ప్రతి నిత్యము ఈ కరెంటులేని బాధ ప్రజలు అనుభవించుట పరిపాటి అయినది.

గృహకృత్యాలలో ప్రజలు, దుకాణములలో వ్యాపారులు విద్యార్థులు ప్రభుత్వోద్యోగులు తమతమ కార్యాచరణలో నిమగ్నులైన సమయములో కరెంటుఆగిపోవటంతోఎంతోశ్రమకల్గుచున్నది. విద్యుచ్ఛక్తిశాఖ ఉన్నతాధికార్లుగల జిల్లా కేంద్రములో ఈలాంటి అవకతవకలు జరుగుచున్నా అధికారులు చర్యగయికొనడంలేదని తెలుస్తున్నది.

## స్వర్ణకారుల సంఘ సమావేశం

ఈ నెల 14 వ తేది వీరభోజయ్య గృహములో పట్టణ స్వర్ణకారుల సంఘపు కార్యవర్గ సభ్యులు సమావేశమై ఈ నెల ఆఖరువారములో జిల్లా మహాసభ జరుపుటకై నిశ్చయించారు. ఈ మహాసభ వ్యవస్థకు ప్రచారనిమిత్తము సూరాయపల్లి బ్రహ్మయ్యను ప్రచారకుడిగా ఈ సంయుక్త సమావేశములో స్వర్ణకారులంతా నిర్ణయించారు. తాలూకా సంఘాలను పర్వరచుటకై జరిగిన కృషిని ఈ సమావేశములో చర్చించారు.

## సన్మానం

పెద్దపల్లి, సెప్టెంబరు 21

సెప్టెంబరు 17నాడు "జ్యోతినాటక కళాసమితి" హైస్కూలు పెద్దపల్లి పక్షమున ప్రఖ్యాత సినీనటుడు శ్రీ కె. రఘురామయ్యకు సన్మానము చేయబడినది. వేయిమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పురజనులు ఈ కళాకారునకు స్వాగతమిచ్చారు. విద్యాలయంలోని జిల్లా స్థాయి నాటక పోటీలలో బడసిన బహుమతులను చిత్రకళా కెర పటములను ఆ యన సందర్శించి మిక్కిలి ప్రశంసించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ మాడభూషి వేదాంత దేశికాచార్యులు సమితి నటీనటవర్గము, పురప్రముఖులు మరియు ఉపాధ్యాయుల పరిచయము గావించి, శ్రీ అమర్చంద్ జైస్వాల్, మునిసిపల్ చెయిర్మెన్ అధ్వర్యమున, శ్రీ యం. కృష్ణమాచార్యుల ప్రార్థనతో కళాకారులకు సన్మాన పత్రము సమర్పించిరి.

విద్యార్థి సమితిసభ్యులు ఇర్ఫానలీ, మత్స్యయ్య, జగన్నాథరావులు పుష్పమాలాలంకృతులను జేయగా. ఉపాధ్యాయ సంఘ పక్షమున శ్రీ కె లింగమూర్తి పుచరశ్శాలవిని కార్యదర్శి శ్రీ కె. తిరుపతిరావు సమర్పించిరి.

శ్రీ రఘురామయ్య తన చిన్ననాటి వెంకటసుబ్బయ్య అను పేరు రామదాసు చిత్రపదర్శన నాటినుండి రఘురామయ్యగా మారెననియు, అతని సంగీతసాధన విధానమును, చిన్నవాటి జీవిత విశేషములను సరసముగా, సరళశైలిలో వివరించి, సభను తన్మయత గావించిరి.

శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు సన్నిహిత సన్మానము నొంది లలితకళల ప్రాధాన్యతను విద్యార్థులకు ప్రస్తావించిరి. స్థానికనాటకకళాధ్యక్షులు "శ్రీ నంబయ్య" సమితి కళాసేవను కొనియాడుచు, ప్రధాన ఉపాధ్యాయులు సభకు వందన సమర్పణము గావించిరి.

## అంతరిక్షంనుండిపడిన మంచుగడ్డ

ఆగస్టు 28 వ తేదీన మాస్కో చేరువనున్న ఒక చిన్నపట్టణములో ఉదయం 10 గంటలకు ఒక స్త్రీ తన కూరగాయలతోటలో పనిచేసుకుంటూ వుండగా వెనుకవైపునఅసాధారణమైన పెద్దశబ్దం వినిపించింది. ఆ మె వెనుతిరిగిచూస్తే ఒకపెద్ద రాయిలాంటిది పైనుంచిపడి నేలలో గుంటపర్వడి వుంది. కిందపడిపగిలిన ఆ రాయిముక్కలు 10-15 మీటర్ల దూరంవరకూ చిందివున్నాయి.

ఆ మెవక్కనే వుండిన మరొఇద్దరు కూడ ఆకాశంనుంచిపడిన ఆ ముక్కలను పరిశీలించడానికి పరుగెత్తారు. ఆశ్చర్యమేమిటంటే అవి రాతిముక్కలు కావు. మంచుగడ్డ ముక్కలు. వెంటనే హారామంచుగడ్డ ముక్కలను కరిగిపోకుండా రంపపొట్టు వగైరాలు కల్పి జాగ్రత్తచేసి మాస్కోకు ఫోన్ చేశారు. ఈ అసాధరణ సంఘటనను గురించి వినగానే మాస్కోలోని ఖగోళశాస్త్ర సంస్థనుంచి కొందరు నిపుణులు అక్కడకు పంపబడ్డారు. 5 కిలోగ్రాముల బరువుగల ఆ మంచుగడ్డ ముక్కలు అతిజాగ్రత్తగా మాస్కోనగరానికి చేర్చబడ్డాయి.

ఈ మంచుగడ్డ ఎక్కడినుంచి పడింది? ఏదైనా విమానం నుంచి పడిందనుకోడానికి ఆ సమయంలో ఆ చుట్టుపక్కల విమానాలేవీ ఎగరలేదని తెలిసింది. ఏ మబ్బులనుంచి అయినా పడిందనుకోడానికి అది పడినప్పుడు మబ్బులేమీలేవు, ఆకాశం అతి నిర్మలముగావుంది.

వీటన్నిటినిబట్టి చూస్తే అది అంతరిక్షంనుంచే పడి వుంటుందనిపిస్తోంది. ఇది చాలా అసాధారణమైన సంఘటన మామూలుగా ఉల్కాపాతాలు సంభవించినప్పుడు రోదసినుంచి ఇనుములేక రాయి ముక్కలు భూమిమీద పడటంకద్దు.

ఇంతవరకు మన శాస్త్రజ్ఞులెరూయీ అంతరిక్షపు మంచుగడ్డను కాకి ఎరుగరు. దీన్ని గురించిన పరిశోధన ఒక ప్రముఖ సోవియట్ శాస్త్రజ్ఞునికి అప్పగించబడింది. సిద్ధాంత రీత్యా అంతరిక్షంలో మంచుగడ్డ రూపంలో ఉల్కలుండడం సంభవమేనని ఆయన అభిప్రాయం. ఇటీవలతోకచుక్కలను గురించి జరిగిన పరిశోధనలలో, వాటిపై రెండు, ఇనుము, రాయి, మంచుగడ్డ మొ॥ వాటితో కప్పబడి వుండవచ్చునని తెలిసింది. బాగా పెద్ద ముక్క విరిగి పడివుండవచ్చు. అది పెద్దది అవడం, తక్కువ వేగంతో రావడంవల్ల వాతావరణంలో పూర్తిగా కరిగిపోకుండా కొంతమిగిలి భూమిమీద పడి వుండవచ్చునని భావిస్తున్నారు. దీన్ని గురించి శాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు.

## శ్రీ ఎల్.కె. ఝా విదేశ పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెం 21

ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా రేపు లండన్‌కు బయలు దేరి వెళ్లుతున్నారు. ఈ నెల 24వ తేదీన లండన్‌లో జరిగే కామన్వెల్త్ రాజ్యాల ఆర్థిక సంప్రతుల సమావేశానికి హాజరవుతారు. ఆ తర్వాత వాషింగ్టన్‌కు వెళ్లుతారు. ఈ నెల 30న అక్కడ ఆరంభమయ్యే ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశానికీ, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశానికీ, ఆయన హాజరవుతారు.

## పరంగల్ అద్దకం పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

వరంగల్, సెప్టెంబరు 21

అద్దకం పారిశ్రామిక సహకార సంఘం (వరంగల్) ప్రత్యేక మహాసభ సెప్టెంబరు 19 నాడు సంఘ ఆవరణములో శ్రీ దేవులపల్లి రాజయ్యాధ్యక్షతన జరిగినది. ఈ దిగువ సుదహరించిన నూతన కార్యవర్గము యెన్నుకోబడినది:

శ్రీయుతులు: కె. రాజన్న (అధ్యక్షులు), జి. కనకయ్య (ఉపాధ్యక్షులు) డి.రాజయ్య[కార్యదర్శి] ఎం.దశరథం [కోశాధికారి]. కార్యవర్గ సభ్యులు: డి. మానిక్యరావు, వి. బాలరాజు, డి. పాండరినాథ్, కె. పెద్దోజి, డి. వీరన్న.

ఈ ప్రత్యేక మహాసభకు శ్రీ ఎన్. యమ్. అన్నారి, సబ్‌రిజిస్ట్రార్ మరియు శ్రీ మోహన్‌రావు సీనియర్ ఇనిస్పెక్టర్ (వాణిజ్య - పరిశ్రమలశాఖ వరంగల్) పాల్గొన్నారు.

సంఘ మేనేజర్ శ్రీ కె.లక్ష్మీనారాయణ ధన్యవాదములతో సభ ముగిసినది.

(మొదటి పేజి తరువాయి)

బంగారం కంటోలు నిబంధనలను మొదట్లో రూపొందించినప్పుడు దేశరక్షణ నిబంధనలకు సవరణలుగా ప్రకటించడం వీలైన పద్ధతిని భావించబడినదనీ, గడించిన అనుభవం దృష్ట్యా పార్లమెంటు ఆమోదంతో ప్రత్యేక చట్టం రూపొందించాలని ప్రభుత్వము నిర్ణయించి త్వరలోనే ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టగలదనీ శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

## నిర్బంధ డిపాజిట్ల పథకం

పార్లమెంటు ప్రస్తుత సమావేశములో అనేకమందిసభ్యులు అతురతతో ఎదురుచూస్తున్న నిర్బంధడిపాజిట్ల పథకము సంగతి ప్రస్తావించి, అది వర్తింపచేయదలిచిన 5 వర్గాలలో మూడు వర్గాల వారి-భూమిశిస్తు చెల్లించేవారు, నగరాలలో ఆస్తులున్నవారు, అమ్మకం పన్ను చెల్లించేవారు- విషయములో ఆ పథకం యింకా అమలుజరగనేలేదనీ ఆ పథకం నిర్వహించవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చిక్కులకిత్యాభూకాముందులు. స్వల్పాదాయవర్గాలపైన, పన్నురూపంలో కాకపోయినా ఆదా రూపంలోనయినా అదనపు భారం కలిగించడానికి సముఖంగా లేవనీ శ్రీ కృష్ణమాచారి చెప్పారు. ఈ నిర్బంధడిపాజిట్లపథకంవల్ల ప్రధాన ఉపయోగం పొందేవి రాష్ట్ర ప్రభుత్వాలే కావటం, భూశిస్తు చెల్లించే వర్గాలనుంచిలభించే డబ్బంతా వాటికే చెందవలసి వుండటంతో మొత్తం ఈ పథకాన్నంతా దురోసారి పరిశీలించి తమ భావాలను వెలిపుచ్చవలసిందని రాష్ట్రప్రభుత్వాలను కోరటం సముచితమని భారతప్రభుత్వం భావించింది. ఆ విధంగా నేను రాష్ట్రముఖ్యమంత్రులందరికీ లేఖలు వ్రాశాను. ఈ పథకాన్ని అమలు పరచాలో, మార్పు చేయాలో, లేదా దీన్ని మానేయాలో తెలుపవలసిందని వారిని కోరాను. వారు పంపిన సమాధానాలను బట్టి చూస్తే భాసిస్తున్నది చెల్లించే వర్గాలకు ఈ పథకాన్ని వర్తింపజేయరాదన్న భావాన్ని అందరూ దాదాపు ఏకగ్రీవంగా వెలబుచ్చారు.

పట్టణాలలో ఆస్తిపాస్తులు ఉన్నవారికీ, అమ్మకం పన్ను చెల్లించేవారికీ గూడా ఈ పథకాన్ని వర్తింపజేయరాదని వారిలో చాలా మంది సూచించారు. భూకామందులకు పట్టణాలలోని ప్రజలకు ఈ నిర్బంధ డిపాజిటు పథకం అనువర్తింపచేయటం వలన స్వచ్ఛందంగా యిచ్చే విరాళాలు తగ్గుతాయన్న విషయాన్ని కొంతమంది ముఖ్యమంత్రులు తెలిపారు. ఇది విస్మరించటానికి వీలుగాని విషయం.

ఈ సిఫార్సు లన్నింటినీ దృష్టియందుంచుకొని భారత ప్రభుత్వం ఈ నిర్బంధ డిపాజిట్ల పథకాన్ని సమీక్షించింది. ఒకే ఆదాయపు వర్గాలకు ఒకే ఆర్థిక స్థాయికి చెందిన వ్యక్తులందరూ ఒకే విధంగా త్యాగాలు చేయునట్లు చూడటం ధర్మం. జీతాలు పొందే పని వారికి సౌలభ్యం కలిగించకుండా మనం భూనిస్తును చెల్లించే వర్గాన్ని ఈ పథకము నుంచి వినాయించలేము.

అందువల్ల భూమిశిస్తు చెల్లించేవారు పట్టణప్రాంతాలలో స్థిరాస్తులు గలవారు, అమ్మకం పన్ను చెల్లించేవారికి సంబంధించిన పథకాలను విడిచిపెట్టేయాలని భారత ప్రభుత్వము నిర్ణయించింది. ఈ పథకాలు ఇంత వరకు అమలులోకి రాలేదు.

ఆదాయం పన్ను చెల్లింపుదారుల వర్గం కిందకు రాకుండా ఉంటూ తెలసరి జీతం పుచ్చుకొనే ఉద్యోగుల విషయంలో ఇటువంటి మినహాయింపే వర్తింపచేయ్యాలని ప్రభుత్వము అభిప్రాయపడుతోంది. వీరు ఇప్పటికి ఇలా డిపాజిటుచేసిన సొమ్ము మొత్తాలు వడ్డీతోసహా వెమవెంటనే ఎటువంటి ఆలస్యంలేకుండా తిరిగి ఇచ్చివేయ్యడానికి ఏర్పాట్లు జరుగుతాయి. ఇక ఆదాయము పన్ను చెల్లింపుదారుల పరిస్థితి వేరు. వారికి సంబంధించినంతవరకు వారు చెల్లించే ఆదాయపు పన్ను రేటు బాగా పెరిగింది. వారికి ఇలా పెరిగిన దాంట్లో కొంతభాగం బచ్చికవడ్డీ ఈ నిర్బంధడిపాజిటు పథకానికి విడుదలము రూపేణా చెల్లించే అవకాశం ఉన్నది. ఈ పథకం విడనాడే పక్షం వారికి పెద్ద ఇబ్బందే కలుగుతుంది. అందుకు కారణం ఏమంటే అయితే తర్వాత తిరిగి చెల్లించబడే డిపాజిట్ల విరాళం చెల్లించడానికి బదులుగా వారు పెద్దమొత్తాలు ఆదాయంవనరు చెల్లించవలసివస్తుంది. అందువల్ల ఆదాయము పన్ను చెల్లించేవారి విషయములో ఈ పథకం మున్నందు కూడా కొనసాగింపబడుతుంది. ఈ మార్పుల సభవారి మద్దతు లభించగలదని ఆశిస్తున్నాను.


సెంట్రల్ రైల్వే

## టెండర్ నోటీసు

ఈ దిగువ పనులకై 15 అక్టోబర్ 1963 మంగళవారం పగలు 12 గంటలలోగా నిర్ణీత ఫారములపై సీల్డు టెండర్లు పర్సంటేజి ప్రాతిపదికపై కోరబడుచున్నవి.

| | అందాజాగా డిపాజిటు చేయవలసిన విలువ | పని పనిచేయ ఎన్నెస్టు మాసములు |
|---|---|---|
| మౌలాలి - సమీకృత పాల్, పాలెట్టు కైసైడింగు నిర్మాణం | రు. 97,269 | రు. 2440 |

పని ప్రారంభించుటకు ఉత్తర్వు తీసుకున్న తేదీ లగాయతు తొమ్మిది నెలలలోగా పనిని పూర్తిచేయవలెను.

రు. 2 విలువగల (రు. రెండు మాత్రమే) టెండరు ఫారము మరియు మిగతా వివరముల డివిజనల్ సూపరింటెండెంట్ (ఎన్జిన్యూటికి ఇంజనీర్ "కన్‌స్ట్రక్షన్") సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

సెంట్రల్ రైల్వే

## టెండర్ నోటీసు

1-10-1963 నుండి 30-6-1964 మరియు (2) 1-10-1963 నుండి 30-6-1964 కొరకు సెక్షనల్ కాంట్రాక్టులకు గాను 5-10-1963 పగలు ఒంటిగంటవరకు పర్సంటేజి ప్రాతిపదికపై సీల్డు టెండర్లను డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజ) సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు కోరుచున్నారు.

| క్రమ సంఖ్య | ఉత్తర డివిజన్ | కాంట్రాక్టు కాలము | మస్టర్ షెడ్యూలు రేట్లను అనుసరించి పనివిలువ అందాజా |
|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. |
| 1. | జాల్నా మరియు పర్భనిల మినహాయించి జాల్నా నుండి పర్భని | 9 నెలలు | 90,000 |
| | | 21 నెలలు | 2,00,000 |
| 2. | పర్భనిని మినహాయించి ఖుర్దేడ్‌ను కలుపుకొని పర్భని నుండి ఖుర్దేడ్ | 9 నెలలు | 1,40,000 |
| | | 21 నెలలు | 2,80,000 |
| 3. | ఖుర్దేడ్‌ను వదలి ఆదిలాబాద్‌ను కలుపుకొని ఖుర్దేడ్ నుండి ఆదిలాబాద్ | 9 నెలలు | 90,000 |
| | | 21 నెలలు | 2,00,000 |

టెండర్ ఫారము ఒక్కంటికి రు. 2 చెల్లించి (ఈ డబ్బు వాపసు ఇవ్వబడదు) 4-10-1963 పగలు 12 గంటలలోగా కార్యాలయము వద్ద చేయు ఏ రోజునైనా టెండరు ఫారముల పొందవచ్చును. మిగతా వివరముల డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగు) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.



27-9-63 శుక్రవారం మ॥ 12 గం॥ విడుదల

ఉత్సాహం చిప్పిల్లే యువహృదయాలే కలిస్తే
పాటల్లోనే మాటలు, మైమరచే చూపులు,
చివరకు మనోకాశంమీద ఒక ప్రణయపు చెక్కు.....

రంజిత్ ఫిలిమ్స్:

# అకేలి మత్ జైయో

దర్శకత్వం: నంద్‌లాల్ జస్వంత్‌లాల్ (కీ.శే)
సంగీతం: మదన్ మోహన్

పాటలు: మజ్రూ
సంభాషణలు: అక్తరుల్ ఇమాన్

తా॥ మీనాకుమారి, రాజేంద్రకుమార్, మినోముంతాజ్, చార్లీ, ఆగ.

**దిల్‌షాద్** (హైదరాబాద్) — **మనోహర్** (సికింద్రాబాద్)

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:
12-00, 3-15, 6-30, 9-30
ఉదయం 11 నుండి 1 గం. వరకు అడ్వాన్సు బుకింగ్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల



దీపక్: హైదరాబాద్ • అంజలి: సికింద్రాబాద్
మరియు ఆంధ్రాలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

గంభీరమైన భావాలను, రమణీయమైన సంభాషణలను సమపాళీగా మేళవించిన చక్కని సాంఘిక చిత్రం.

శ్రీపాదఆర్ట్ పిక్చర్స్
# పునరన్న
నవయుగ
బ్యానర్: పి.పి. సుబ్బారావు దర్శకత్వం: కె. త్రయ్యగారు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.



27-9-63 శుక్రవారం మ॥ 12-30 కు విడుదల

ఒక ముగ్ధసుకుమార హృదయం పరిష్కరించుకోవలసిన ప్రణయ సమస్యల చిక్కు ప్రశ్న.....
మనస్సుల నాకర్షించే విశిష్ట సంఘర్షణల మాల.....

సదాశివ్ చిత్రాన్:

# * బేగాన *




నిర్మాత, దర్శకుడు: సదాశివ్ జె. రావ్ కవి
సంగీతం: సచిన్ జగ్‌మోహన్

* ధర్మేంద్ర, సుప్రియ, సైలేష్ కుమార్, మాధవి, బ్రహ్మీ ప్రసాద్, సునిల్ కుమార్, మాస్టర్ రాజు, మాస్టర్ అనిల్, బాబ్లు, ఆగ.

**రాయల్** - హైదరాబాద్ — **అలంకార్** - సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

— శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల



27-9-63 శుక్రవారం విడుదల

# సాగర్ & ప్యారడైజ్

హైదరాబాద్ — సికింద్రాబాద్
మరియు లక్ష్మీ - వరంగల్

రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్:

# "లక్షాధికారి"

ఉత్తమ సాంఘిక కథావస్తువు

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం, నాగయ్య, మిక్కిలినేని.

దర్శకత్వం: వి. మధుసూదనరావు
సంగీతం: చలపతిరావు

నిర్మాతలు: డి. వి. రెడ్డి, తిమ్మారెడ్డి, కృష్ణమూర్తి.

— వాణి విడుదల.


Edited Printed published by N Narotham Reddy M. A. for the Golkonda publicalons Ltd at golkonda printning press Hyderabad A. p